## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:33 | volume:1, Issue:33 | శనివారం 30 అగస్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్



ఉత్తరాఖండ్‌లో వరుస క్లౌడ్ బరస్ట్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవలే రెండు సార్లు క్లౌడ్ బరస్ట్‌లు జరగ్గా అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు తీవ్ర విషాదాన్ని నింపాయి. ఇక ఇప్పుడు మరోసారి రుద్ర ప్రయాగ్, చమోలీ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ జరిగింది. దీంతో అలకనంద ఉగ్రరూపం దాల్చింది. వరద ప్రవాహానికి పలు ఇళ్లు కొట్టుకుపోయినట్టు సమాచారం అందుతోంది. భారీ వర్షాలకు ఇళ్లు నేల కూలడంతో శిథిలాల కింద అనేకమంది బాధితులు చిక్కుకున్నట్టు తెలుస్తోంది. చమోలీ జిల్లా తహసిల్ దేవల్ లోని మోపాటలో వరదల్లో ఇద్దరు వ్యక్తులు కొట్టుకుపోయినట్టు సమాచారం. అంతే కాకుండా కేదారి ఘాటిలోని వాలారా గ్రామంలో వంతెన కొట్టుకుపోవడంతో తీవ్రనష్టం జరిగింది. ప్రమాదంపై సీఎం పుష్కర్ సింగ్ ఘామి ఎక్స్ వేదికగా స్పందించారు. స్థానిక అధికారులు యుద్ధ ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ ప్రమాదంపై తాను నిరంతరం అధికారులతో సంప్రదిస్తున్నానని చెప్పాఆరు. కలెక్టర్, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేసినట్టు తెలిపారు. ప్రజలు క్షేమంగా బయపడాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

## ఆరోపణలను కొట్టిపారేసిన వైష్ణవోదేవి బోర్డు



వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా.. ఆ సూచనలను పట్టించుకోలేదని వస్తున్న ఆరోపణలను శ్రీ మాతా వైష్ణవో దేవి బోర్డుకొట్టిపారేసింది. ఆగస్టు 26వ తేదీన మధ్యాహ్నామే యాత్రను నిలిపివేసినట్లు బోర్డు చెప్పింది. క్లౌడ్‌బస్ట్ జరడానికి ముందే భక్తుల క్షేమం దృష్ట్యా తాము ఆ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వెల్లడించింది.


మిగితా 7లో...


## కాళేశ్వరంపై పీసీ ఘోష్ నివేదిక..

- కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్...
- గురువారం నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి అందజేత...
- శుక్రవారం ముఖ్యమంత్రికి అందజేసిన మంత్రులు...

హైదరాబాద్: కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇవాళ(శుక్రవారం ఆగస్టు1) అధికారులు సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్



కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డికి నివేదికను అధికారులు అందజేశారు. ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు కమిటీని నియమించింది తెలంగాణ ప్రభుత్వం. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా కమిటీని నియమించింది. ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈ నెల 4వ తేదీన రాష్ట్ర కేబినెట్‌కు పీసీ ఘోష్ కమిషన్ సమర్పించనుంది. ఈ క్రమంలో నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తెలిపేందుకు ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది.

# 'ఓట్ చోరీ'

## మరిన్ని ఆధారాలు బయటపెడతా



పాట్నా: 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదంతో 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బీజేపీ, ఎన్నికల సంఘంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తమ ఓట్లను దొంగిలిస్తే బీహార్ ప్రజలు సహించబోరన్నారు. ఓటర్ల జాబితా నుంచి రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆక్షేపించారు. అందులో ఎక్కువమంది బడుగు బలహీనవర్గాల వారే ఉన్నారని అన్నారు.సీతామఢలో నిర్వహించిన ఓటర్ అధికార్ యాత్రలో గురువారం ఆయన మాట్లాడుతూ.. 'ఓట్ చోరీ' గురించి రానున్న రోజుల్లో మరిన్ని ఆధారాలు బయటపెడతానని అన్నారు. "ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ఓట్లను దొంగిలించాయి. గతంలో మహారాష్ట్ర, హర్యానా, కర్నాటకలో ఇదే పంథా కొనసాగించారు. ఇప్పుడు బీహార్ వంతు వచ్చింది. కానీ, ఇక్కడి ప్రజలు దీన్ని సహించరు." అని అన్నారు. యాత్రలో భాగంగా స్థానిక సీతాదేవి ఆలయాన్ని రాహుల్ సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘం తీరును తప్పుబడుతూ రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈనెల 17న ప్రారంభమైన యాత్ర.. 16 రోజుల పాటు 1,300కి.మీ మేర సాగనుంది. వచ్చే నెల 1న పాట్నాలో నిర్వహించే భారీ సభతో ముగుస్తుంది.

## రుషికొండ భవన నిర్మాణాలలో వైసీపీ ప్రజలను మోసం చేసింది



విశాఖపట్నంలో పర్యటిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. సేనతో సేనాని కార్యక్రమంలో భాగంగా నాయకులతో వరుసగా భేటీ అవుతున్నారు.. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ శుక్రవారం రుషికొండలో పర్యటించారు. రుషికొండకు చేరుకున్న ఆయన అక్కడి భవనాలను పరిశీలించారు. పవన్ కల్యాణ్ వెంట పలువురు జనసేన ఎమ్మెల్యేలు అధికారులు ఉన్నారు. రుషికొండ టూరిజం భవనాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రుషికొండ భవన నిర్మాణాలలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. టూరిజం భవనాల రెనొవేట్ చేస్తామని.. ఉన్నవి పడగొట్టి కొత్త భవనాలు కట్టారన్నారు. చెట్లను నరికేసి పర్యావరణాన్ని దెబ్బతీశారన్నారు. రుషికొండ భవనాల నిర్మాణంలో మట్టి అమ్ముకుని అవినీతికి పాల్పడ్డారని పవన్ కల్యాణ్ ఆరోపించారు. రూ. 450 కోట్లు ఖర్చు పెట్టిన భవనంలో అప్పుడే పెచ్చులు ఊడుతున్నాయన్నారు. ఇంజనీర్లతో రుషికొండ భవనాల సేఫ్టీ ఆడిట్ జరిపించాలని సూచించారు. గతంలో టూరిజం శాఖకు ఏడాదికి రూ. 7కోట్ల ఆదాయం వచ్చేది.. ఇప్పుడు ఏడాదికి రూ.కోటి కరెంట్ బిల్లులు చెల్లించాల్సి వస్తోందన్నారు. లేపాక్షి ద్వారా ఫర్నీచర్ కొన్నట్టు బిల్లులు చేసుకున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గతంలో తమను రుషికొండకు రాకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. గతంలోనూ రుషికొండ భవనాలను పరిశీలించారు పవన్ కల్యాణ్.

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్




జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో రహమత్ నగర్ నందు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రసంగిస్తూ గత 10 సంవత్సరాల కాలం లో బి ఆర్ ఎస్ పార్టీ ఒక రేషన్ కార్డు పంపిణీ చేయకపోగా నేడే చేస్తున్నా ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందిలు పెడుతున్నారు. ఇప్పటిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సుమారు 40 లక్షల మందికి కార్డులు జారీ చేసామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని సన్న బియ్యం పథకం మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నారు అని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మహిళలకు ఫ్రీ బస్సు. ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇల్లు పథకం. ఆరోగ్యశ్రీ. ఇంకా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలుపారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల సందర్భంగా ఇక్కడ ప్రజలు కాంగ్రెస్ కి మద్దతుగా నిలిచారో రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. చిత్రంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. నా రాష్ట్ర ఆయిల్ ఫీడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్. వివిధ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## చెట్లతోనే మానవాళి మనుగడ



- ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దుదాం...

నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలుగా తయారవుతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ని ఏకో పార్కులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఆర్ పి ఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, టి జి ఎస్ పి 5 వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు.

## రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించే పనిలో ఉన్నారు



కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని చెబుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును కట్టి తీరుతామని లోకేశ్ మాట్లాడుతుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. 'మా తెలంగాణ హక్కుల సంగతి ఏమిటి' అని ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకులు ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏదో లోపాయికారి ఒప్పందం చేసుకున్నందువల్ల వారు మాట్లాడటం లేదని ఆయన ఆరోపించారు. గోదావరి-బనకచర్ల అజెండాలో ఉంటే తాము ఉమ్మడి రాష్ట్రాల సమావేశానికి రాబోమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్రానికి లేఖ రాస్తే, ముఖ్యమంత్రి, అధికారులు మాత్రం ఇటీవల హాజరయ్యారని గుర్తుచేశారు. రాత్రికి రాత్రి ఢిల్లీకి వెళ్లి... మొదటి అంశమే బనకచర్ల ఉన్నప్పటికీ సమావేశంలో పాల్గొని, కమిటీ వేయడానికి అంగీకరించారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ధైర్యం చూసుకొని లోకేశ్ బనకచర్ల కట్టి తీరుతామని చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బనకచర్లపై ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ మౌనం కారణంగానే చంద్రబాబు బనకచర్లపై బుల్డోజింగ్ విధానంతో వెళుతున్నారని విమర్శించారు. మేం బనకచర్ల కట్టి తీరుతామని లోకేశ్ చెబుతుంటే, అసలు బనకచర్ల కడితే కదా అడ్డుకునేది అని రేవంత్ రెడ్డి చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు.

# అమ్మ భాష అమృతం,అనంతం,ఆనందం



**గంభీరావుపేట. ఆగస్టు 29 మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలుగు విభాగ అధ్యాపకులు ఇ.భార్గవి మరియు యం.దీపిక ఆధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం. ప్రభాకర్ అధ్యక్షతన తెలుగు భాషాదినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించికళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ, తెలుగు కవి మరియు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు162 జయంతిని పురస్కరించుకుని కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని జరపుకోవడం అభినందనీయమని అన్నారు. గిడుగు రామ్మూర్తి తెలుగు భాషను ప్రోత్సహించడానికి ఆయన తన జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేశారని,తెలుగు భాష గొప్పతనాన్ని,చరిత్ర మరియు సంస్కృతి గురించి, భాష యొక్క అందాన్ని, పరమార్థాన్ని తెలుసుకోవడంలో తెలుగు ఎంతగానో ఉపయోగపడుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తెలుగు విభాగ అధిపతులను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వి.వాణి, కోఆర్డినేటర్ డాక్టర్. వై.ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్, డాక్టర్.ఆది విష్ణు, డాక్టర్. కె.వి.భిక్షమయ్య, ఎ.మనోహర్,బి.శ్రీనివాస్, మహేష్,కృష్ణ ప్రసాద్, శైలజ, జగన్నాథం, రవిందర్, రమ్య,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్రిడ్జిని నిర్మించండి మమ్మల్ని ఆదుకోండి...



**బాగిరతిపల్లి రైతులు ఆవేదన చిన్న శంకరంపేట ఆగష్టు 29(మన వార్తా ప్రతినిధి)**
చిన్న శంకరంపేట మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని భాగిరతిపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది, గ్రామానికి చెందిన రైతులకు సంబంధించి సుమారు 1200 ఎకరాల వరకు సాగు చేస్తున్నారు, గతంలో బ్రిడ్జి నిర్మాణ%శీ% కోసం ఎన్నోసార్లు ఎస్టిమేషన్ కూడా చేయడం జరిగింది, రైతులు తమ పంట పొలాల దగ్గరికి వెళ్లాలంటే వాగు ఉధృతంగా పారడంతో వెళ్లలేని పరిస్థితి నెలకొంది, 1/2 కిలోమీటరు పొలాల దగ్గర వెళ్లాల్సి ఉండగా ప్రస్తుతం సుమారు 14 కిలోమీటర్ల వరకు తిరిగి పోవాల్సి వస్తుంది, గ్రామానికి చెందిన రైతులు వాగు వద్దకు చేరుకొని అధికారులు స్పందించి ఇప్పటికైనా ఇక్కడ బ్రిడ్జ్ నిర్మించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన రైతులందరికీ కూడా వ్యవసాయం మొత్తం వాగు దాటి పోవాల్సి వస్తుందని గ్రామస్తులంతా కూడా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలని, వాగులో ఇంత ఉధృతంగా నీరు ప్రవహిస్తే పొలాల వద్దకు ఎలా వెళ్లాలని వారు వాపోయారు, నాయకులు అధికారులు మారిన మాకు మాత్రం ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేయడం లేరని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి త్వరగా పనులు చేపట్టి బ్రిడ్జిని నిర్మించాలని వారు అధికారులను కోరారు.

# ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి తిమింగలం..



**-వీణవంక మండలం చల్లూరు గ్రామంలో పంచాయతీ సెక్రటరీ.. వీణవంక, ఆగస్టు 29, (మన వార్త ప్రతినిధి) :** ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో వేతనాలు తీసుకుంటూ లంచాలు అడుగుతున్నారని ఒక వ్యక్తి ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం డీఎస్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే వీణవంక మండలం చల్లూరు పంచాయతీ సెక్రటరీ కుంభం నాగరాజు ఒక వ్యక్తి ఇంటి నెంబర్ కేటాయింపు విషయంలో వ్యక్తి నుండి 20,000 డిమాండ్ చేయగా సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను సంప్రదించగా కరీంనగర్ డీఎస్ పి విజయ కుమార్ బృందం ఎంతో చాకచక్యంగా నిందితున్ని పట్టుకుని, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నిందితులు ఎంత పెద్ద వారైన లంచం అడిగే ఎంత పెద్ద తిమింగలం అయిన తన దృష్టికి తీసుకురావాలని, 1064 ట్రోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. బాధితుడి పేరు చాలా గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# స్పాట్ అడ్మిషన్...




**గంభీరావుపేట ఆగస్టు 29 మన వార్త ప్రతినిధి..**
తెలంగాణ మోడల్ స్కూల్ దమ్మన్నపేట్ లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశం పొందడానికి సోమవారం రోజు స్పాట్ అడ్మిషన్స్ సౌకర్యం కల్పించ బడిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. శ్రీలత తెలిపారు. ఆసక్తి గల వారు సోమవారం రోజు పాఠశాలలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్స్ పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.ఇట్టి అవకాశాన్ని మండలం లోని అన్ని గ్రామాల విద్యార్థులు లు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## అలుగులు పారుతున్న చెరువులను సందర్శించిన తహాశీల్దార్ గ్రేసి బాయ్



**నార్సింగి ఆగష్టు 29 (మన వార్త ప్రతినిధి)** భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వాగులు వంకలు అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్న వాటిని నార్సింగి మండల తాసిల్దార్ గ్రేస్ బాయ్ ఆర్ ఐ శ్రీధర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని చెరువులు కుంటలు నిండి అలుగులు పారుతున్నాయని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు,వాగులు,వంకల దగ్గరికి వెళ్లరాదని విజ్ఞప్తి చేశారు.ప్రమాదకరమైన ప్రదేశాలకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ప్రవాహాలకు దగ్గరగా వెళ్లి చూడటం,ఫోటోలు లేదా సెల్ఫీలు తీయడం ప్రమాదకరమనిన్నారు

# దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులను పరిశీలించిన తహాశీల్దార్ గ్రేసీ భాయ్...



**నార్సింగి ఆగష్టు 29 (మన వార్త ప్రతినిధి)**
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నార్సింగి మండలం పరిధిలో వల్లభాపూర్ వద్ద 44వ జాతీయ రహదారి పక్కన దెబ్బ తిన్న రొడ్డును శుక్రవారం తహశీల్దార్ గ్రేస్ బాయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్డును జిఎంఆర్ అధికారులు జాతీయ రహదారి మరమ్మత్తులు చేపట్టారని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున ప్రయాణికులు జాగ్రత్తగా వెళ్లాలని, అతివేగంగా వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని, మూడు రోజుల కురిసిన వర్షాలకు చాలా చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, ఇరిగేషన్ ఏఈ సాయి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి విజృంభణ తదితరులు పాల్గొన్నారు.

# మన వార్త ప్రభావం కార్పొరేషన్ తక్షణ స్పందనతో కాలువల శుభ్రపరిచే పనులు ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 29 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో కార్పొరేషన్ ఆఫీస్ ఎదుట నిల్వ నీటి సమస్యపై మన వార్తలో "జలమహిమ" అనే శీర్షికతో ప్రసారమైన వార్తకు అధికారులు వెంటనే స్పందించారు. వర్షం కారణంగా ఏర్పడిన నీటి నిల్వలు, దానివల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన వార్తలో హైలైట్ అయిన వెంటనే కార్పొరేషన్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి తక్షణ చర్యలు చేపట్టారు.స్థానికుల నుండి వచ్చిన ఫిర్యాదులు, అలాగే మీడియాలో వెలుగులోకి వచ్చిన సమస్యల నేపథ్యంలో కార్పొరేషన్ సిబ్బంది మురికి కాలువలను శుభ్రపరిచే పనులను ప్రారంభించారు. నిల్వ నీరు కారణంగా ఏర్పడిన చెత్త, బురద, దుర్వాసనతో పాటు దోమల సమస్యలు ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే అవకాశముందని గుర్తించిన అధికారులు కాలువల్లోని చెత్తను తొలగించి నీరు సులభంగా పారిపోయేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది యంత్రాలను వినియోగించి బురదను తొలగించారు. చెత్తతో నిండిపోయిన కాలువలు శుభ్రం కావడంతో ప్రాంతంలో కొంత ఉపశమనం లభించింది. స్థానికులు ఈ సందర్భంగా మాట్లాడుతూ "మన సమస్యను మన వార్త వెలుగులోకి తెచ్చిన వెంటనే అధికారులు స్పందించి శుభ్రపరిచే పనులు చేపట్టడం మాకు చాలా ఉపశమనం కలిగించింది. ఇకపై ఇలాంటి సమస్యలు రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాము" అన్నారు.అధికారులు మాట్లాడుతూ "ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తాం. వర్షాకాలం దృష్ట్యా మురికి కాలువలను తరచూ శుభ్రపరిచే చర్యలు చేపడతాం" అని హామీ ఇచ్చారు.


సుజాతనగర్ కార్పొరేషన్ ఆఫీస్ ఎదురుగా రోడ్డు జలమయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో కార్పొరేషన్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి వర్షపు నీటితో జలమయం అవ్వడంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. చిన్న వర్షం కురిసినా భారీగా నీరు నిల్వ పోవడం వల్ల వాహనదారులు, పాదచారులు నిత్యజీవితంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు.ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, "కార్పొరేషన్ ఆఫీస్ ఎదురుగానే ఇంత సమస్య ఉంటే మిగతా ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో?" అని ప్రశ్నిస్తున్నారు. రోడ్డు మధ్య నిల్వైన మురికి నీటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే దోమల పెరుగుదలకు దారి తీస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు అధికారులు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, రోడ్డు పునరుద్ధరణ



# పంట నష్ట వివరాలు సేకరించిన వ్యవసాయ శాఖ అధికారులు...



**రామాయంపేట ఆగష్టు 29(మన వార్త ప్రతినిధి)**
గత మూడు రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు తోడుగా ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద ప్రవాహం దాటికి వరి మొక్కజొన్న సోయా వంటి పంటలు నీట మునగడం మరియు ఇసుక మేట వేయడం జరిగింది దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ ద్వారా పరిశీలించడం జరిగింది ఈరోజు రామయంపేట మండల పరిధి రామయంపేట పట్టణ శివారులో గల వర్షం దాటికి దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ ఏకధాటిగా కురిసిన వర్షాల ప్రభావం వల్ల రామయంపేట మండల వ్యాప్తంగా 1687 ఎకరాలలో 1002, మంది రైతులకు సంబంధించిన వరి పంట మొక్కజొన్న సోయా కూరగాయలు మునిగిపోవడం కొన్ని ప్రాంతాల్లో ఇసుక మేటలు వేయడం జరిగింది ఈ దెబ్బతిన్న ప్రాంతాలను వ్యవసాయ శాఖ విస్తీర్ధాధికారులు పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక పంపడం జరుగుతుందని ప్రాథమిక అంచనా ప్రకారం రామాయంపేట మండల వ్యాప్తంగా 16 గ్రామాల్లో వరి మొక్కజొన్న సోయా కూరగాయపంటలు1687 ఎకరాల్లో మంది రైతులకు సంబంధించిన పంట నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక గుర్తించడం జరిగింది ఈ వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుంది రైతులకు ఎవరు అధైర్య పడకూడదని , ఎరువుల వినియోగం పురుగుమందుల పిచికారిని కొన్ని రోజులపాటు వాయిదా వేసుకోవాలని పొలంలో నిలిచిన నీటిని బయటికి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని చెరువుల నుండి నీటి ప్రవాహం ఇంకా ఉన్న నేపథ్యంలో అటువైపుగా రైతులు ఎవరు వెళ్లకూడదని, ఈ వర్షాలు ఆగిన తర్వాత 19.19.19,13.0.45 వంటి పోషకాలను పైపాటిగా లీటర్ నీటికి ఐదు నుండి 10 గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు సందీప్ , సాయికృష్ణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బియ్యం, నగదు పంపిణీ చేసిన సంఘ సేవకుడు రాజిరెడ్డి...

**రామాయంపేట ఆగష్టు 29 (మన వార్త ప్రతినిధి)** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి ముందుకొచ్చారు. మండల పరిధిలోని ఆర్ వెంకటాపూర్ గ్రామంలో పోసాని కుంట తెగిపోవడంతో ఇళ్లలోకి చేరిన నీటి వల్ల, నిత్యవసర వస్తువులు, బియ్యం తడిసిపోయి



తీవ్ర ఇబ్బందులు పడ్డ, బాధితులకు ఆయన తరపున శుక్రవారం తన వంతు సాయంగా బియ్యం, నగదును పంపిణీ చేశారు. హైదరాబాద్ లో నివాసముంటున్న ఆర్ వెంకటాపూర్ గ్రామ వాసి వెంకుగారి రాజిరెడ్డి, తన గ్రామంలో వరద బాధితులు పడుతున్న కష్టాల గురించి తెలుసుకుని స్పందించారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ. 1,000 నగదును అందజేశారు. ఆయన వ్యక్తిగతంగా హాజరు కాలేకపోవడంతో, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) నాయకుల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి. శ్రీనివాస శర్మ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో బాధితులకు సాయం చేసిన రాజిరెడ్డిని అభినందించారు. సమాజ సేవనే పరమావధిగా భావిస్తూ బడుగు, బలహీనవర్గాలకు ఆయన అందిస్తున్న సాయం ఎంతో గొప్పదని కొనియాడారు. టీయూడబ్ల్యూజే రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం మాట్లాడుతూ, వెంకటాపూర్ ప్రజల సమస్యలను పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చామని, ఇలాంటి విపత్తు సమయాల్లో రాజిరెడ్డి వంటి సేవాదృక్పథం ఉన్న వ్యక్తుల సాయం అవసరమని తెలిపారు. వరదలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు, వరద బాధ్యత సహాయం కింద వెంటనే బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయాలని జిల్లా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి పూడెం దేవరాజ్, రామాయంపేట మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పటేరి రాము, జర్నలిస్టులు బల్ల యాదగిరి, రామ్చంద్ర రెడ్డి, సర్దార్ సింగ్, సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 29 (మనవార్త ప్రతినిధి):** జిల్లా కోర్టు పరిధిలో సెప్టెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏవైనా పెండింగ్‌లో ఉన్న కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుని పూర్తిగా ముగించుకునే అవకాశం ఉ ఒదని తెలిపారు. ముఖ్యంగా యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూవివాదాలు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్లు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర వివిధ రకాల కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. కాబట్టి తమపై లేదా తమ బంధువులపై ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి ఈ లోక్ అదాలత్ మంచి వేదిక అవుతుందని, అందరు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రాజేందర్ సూచించారు

## ప్రసూతి మరణాల సమీక్ష సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 29( మన వార్తా ప్రతినిధి )** కొత్తగూడెం ఆగస్ట్ 29( స్కై న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం డీఎం ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మి అధ్యక్షతన పాల్వంచ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో ప్రసూతి మరణాల సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో, నాలుగు ప్రసూతి మరణాల కేసుల వివరణాత్మక సమీక్షలను సమర్పించారు. చంద్రుగొండ, ఎంపీ బంజారా కొత్మారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వైద్య అధికారులు హాజరై ప్రతి కేసుపై సమగ్ర నివేదికలను సమర్పించారు. ప్రతి గర్భిణీ స్త్రీని సకాలంలో నమోదు చేయడం, అధిక-ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం అటువంటి కేసులను అధునాతన నిర్వహణ కోసం ఉన్నత రిఫెరల్ కేంద్రాలకు సూచించడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ ఎస్. జయలక్ష్మి నొక్కి చెప్పారు. ప్రసూతి మరణాలను నివారించడానికి కౌన్సెలింగ్ ఆరోగ్య విద్య కీలకమైన చర్యలు అని ఆమె హైలైట్ చేశారు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రతి దురదృష్టకర సంఘటన ఒక పాఠంగా ఉపయోగపడాలని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి. మధువరన్, డాక్టర్ పి. స్పందన, డాక్టర్ భూపాల్ రెడ్డి, డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్మోహియుద్దీన్ కూడా పాల్గొన్నారు, వారు చర్చలు సమీక్షలలో చురుకుగా పాల్గొన్నారు. వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రమాదాలను ముందస్తుగా గుర్తించడం మెరుగుపరచడం రోగులు ఆరోగ్య సంరక్షణ కార్మికులకు నిరంతరం అవగాహన కల్పించడం ద్వారా ప్రసూతి ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో ఆరోగ్య శాఖ యొక్క నిబద్ధతను ఈ సమావేశంలో వివరించారు .

## ఎమ్మెల్యే ఆదేశాలతో హైడ్రా లోటస్ పాంట్ కాలనీలో



**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 29 మన వార్త** :అల్వాల్ సర్కిల్ పరిధిలోని లోటస్ పాంట్ కాలనీ రోడ్ సమస్యను స్థానికులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు హైడ్రా శాఖ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వర్ చేరుకుని రోడ్డును పరిశీలించి, సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు హేమంత్, చంద్రశేఖర్, యాదగి, మానిక్ ప్రభు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, విజయశేఖర్ తదితరులు కూడా పాల్గొన్నారు. స్థానికులు సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం



**జమ్మికుంట, ఆగస్టు 29( మన వార్త ప్రతినిధి):** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం గండి రంజిత్ కుమార్ గౌడ్ అందుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ ఎనిమిదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ అవార్డును అందుకున్నారు. నిత్యం గీతా కార్మికుల సమస్య కోసం పోరాటం చేస్తూ గీత కార్మికుల హక్కుల సాధనకై కృషి చేస్తూ కార్మికులను బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళుతున్న రంజిత్ గౌడ్ కు ఈ అవార్డును అందజేశారు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది.

## ప్రమాదాలకు నిలయంగా నాగారం,సుధనపల్లి రోడ్డు



**-ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కి నోచుకోని రహదారులు....**

**హసన్ పర్తి ఆగస్ట 29(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సుదనపల్లి నాగారం గ్రామాల మధ్యలో గల రోడ్డు అకాల వర్షాలకు గుంతల మాయమై ప్రమాద కరంగ మారింది. సుదనపల్లి,శ్రీరాముల పల్లి, గ్రామస్తులు నిత్యం ప్రయాణం చేసే రోడ్డు గుంతల మయంగ మారి ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలి అంటే ఏలాంటి ప్రమాదం జరుగుతోందో అని గ్రామస్తులు బయదొలనకు గురి అవుతున్నారు. మారేది ప్రభుత్వాలు మాత్రమేనని అభివృద్ది మాత్రం శూన్యం అని గ్రామస్తులు అంటున్నారు. మారేది ప్రభుత్వాలు,ప్రజా ప్రతినిధులు మాత్రమేనని అభివృద్ధి మాత్రం శూన్యం అని గ్రామస్తులు అంటున్నారు.

## హైడ్రా టీం యాక్షన్ వీబీసీటీ సిల్ట్ క్లియర్ స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 29 మన వార్త :** అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ పరిధిలోని తుర్కపల్లి, బొల్లారం ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్డుపై భారీగా మట్టి, సిల్ట్ పేరుకుపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహేష్ చెలిమెల మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే హైడ్రా టీమ్ సిబ్బందిని అక్కడికి పంపించి, ఏఆర్కే హోమ్స్ నుండి విబి సిటీ వరకు పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహేష్ చెలిమెల ఆధ్వర్యంలో ఏఆర్కే హోమ్స్ అధ్యక్షుడు వెంకటస్వామి, గోపాలకృష్ణ, గోపాల్ మరియు కాలనీ సభ్యులు పాల్గొని సహకరించారు. స్థానికులు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## న్యాయశాఖ ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో న్యాయాధికారికి ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 29 (మన వార్త ప్రతినిధి)** కొత్తగూడెం లీగల్: కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వనం వినయ్‌కుమార్‌ను జిల్లా న్యాయశాఖ ఉద్యోగులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ న్యాయాధికారి వినయ్‌కుమార్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ దీకొండ రవికుమార్, ట్రెజరర్ లగడపాటి సురేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ నిమ్మల మల్లికార్జున్, ఉపాధ్యక్షులు ఈ. మీనాకుమారి, జి. ప్రమీల, జాయింట్ సెక్రటరీ హెచ్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడిగా కాసుపాక రమేష్..



**ఇల్లంతకుంట,ఆగస్టు 29 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా కాసుపాక రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,సహకరించిన మానకొండూర్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ బాధ్యతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,అని తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో,పార్టీ బలోపేతం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

## యూరియా కోసం తప్పని తిప్పలు వర్షంలోనూ చంటి పిల్లలతో వరుసలో నిలబడిన మహిళ రైతులు



**-యూరియా కోసం పడిగాపులు కాసిన రైతులు....**

**-ఉదయం 5 గంటల నుండి చెప్పులు, సంచులు, బండరాలు, వరుసలో పెట్టిన రైతులు......**

**చిన్న శంకరంపేట ఆగష్టు 29 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలో రైతులకు యూరియా తిప్పలి తప్పడం లేదు, చిన్న శంకరంపేట మండలం గవలపల్లి శ్రీ రామలింగేశ్వర ఫర్టిలైజర్ దుకాణానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఓవైపు వర్షం పడుతున్న యూరియా కోసం ఉదయం 5 గంటల నుండి చెప్పులు, రాళ్లను లైన్లో పెట్టి వరుసలో నిలబడ్డారు, సుమారు 1000 మందికి పైగా రైతులు యూరియా కోసం రావడంతో పోలీసుల పహారా మధ్య స్థానిక రైతు వేదికలో యూరియా టోకెన్లను రైతులకు అందజేశారు, ఎలాంటి గొడవలు జరగకూడదని ఉద్దేశంతో స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తన సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేశారు, ప్రభుత్వం యూరియా కోసం ఆందోళన చెందవద్దని అధికారులు చెబుతున్న ఇక్కడ మాత్రం రైతులకు సరిపడా యూరియా అందడం లేదు ఒక వ్యక్తికి ఒకే యూరియా సంచి అని సూచించడంతో భార్యాభర్తలు వచ్చి వరుసలో నిలబడడం జరుగుతుంది, ఓవైపు వర్షం కురుస్తున్న యూరియా కోసం తప్పని పరిస్థితిలో మహిళా రైతుల సైతం చంటి పిల్లలను ఎత్తుకొని వరుసలో నిలబడ్డారు,ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసాయని పొలాలకు యూరియా వేస్తేనే దిగుబడి వస్తుందని ఒక వ్యక్తికి ఇవ్వడంతో సరిపోక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆ విధంగా వ్యక్తం చేశారు, యూరియా అందుబాటులో ఉంది ఆందోళన చెందకూడదని అధికారులు ఒకవైపు చెబుతున్నప్పటికీ ఇక్కడ మాత్రం రైతులకు కావాల్సినంత యూరియా సరిపడా కావడం లేదు, ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులకు కావాల్సిన యూరియాను అందించాలని వారు కోరారు,

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం 2వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు



**వరంగల్ ఆగస్టు29(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ బీసీ ప్రజా సంఘం 2 సం.వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ ఓ సిటీలోని తెలంగాణ బీసీ ప్రజా సంఘం తాత్కాలిక కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సంఘం జెండా ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయన భరత్ మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడ్డ తెలంగాణ బీసీ ప్రజా సంఘం రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగింది ఈ రెండు సంవత్సరంలో అనేక బీసీ ఉద్యమాల్లో పాల్గొని ప్రతి ఒక్క బీసీ ఉద్యమానికి తన వంతు పాత్ర ఉందని అన్నారు రానున్న రోజుల్లో బలమైన శక్తిగా అవతరించి బీసీలు అభివృద్ధికి పాటుపడదామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర నాయకులు. వాసం సాంబయ్య, వాసం సురేష్,పాల రంజిత్ కుమార్,చిత్తారి రజిత సంజీవ్ కుమార్,గుడికందుల వీరేశం,మాదినేని మల్లేష్,రవి సాగర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు తురాయి రజిని,వరంగల్ నగర అధ్యక్షులు గొగ్గుల సాంబయ్య,జిల్లా మహిళా నాయకులు పద్మ, సుజాత,శ్రీవిద్య,హరిత,కొప్పుల రవి. కిషన్. రాజు. బషీర్,మడి శెట్టి చందు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 29( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పి.జి. కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.రవేష్ అధ్యక్షతన తెలుగు అధ్యాపకురాలు డా.ఎం. శ్యామల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ గిడుగు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొద్దిమంది వరకే పరిమితమైన చదువును అందరికీ అందుబాటులోనికి తెచ్చిన వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని, భాషలెన్ని నేర్చుకున్నా భావోద్వేగాలను వ్యక్తం చేయడానికి మధురమైన తెలుగు భాషకు సాటేది లేదని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.. కుమార్ మాట్లాడుతూ తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోనికి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న మాధుర్యాన్ని తెలియజేసిన మహనీయులు గిడుగు అని కొనియాడారు. తెలుగు అధ్యాపకురాలు డా. ఎం. శ్యామల మాట్లాడుతూ తెలుగు భాషా ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు తెలుగు మాధ్యమం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం జారీచేసే జీ ఓ లు, ఉత్తర్వులు, వెబ్ సైట్లు, సమాచారం అన్ని తెలుగులో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.కె. రాజేంద్రం, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.కె గణేష్, ఉమాకిరణ్, డా. కె. మాధవి, రాజ కుమార్, ఎంబడి రవి, శ్రీనివాస్ రెడ్డి, రవిందర్, మమత, రవిప్రకాష్, శ్రీనివాస్, సుశ్మ, శ్రీనివాస్, రమేష్, సాయికుమార్, శివకృష్ణ మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా కోసం ఉదయం నుంచే క్యూలైన్‌లో మహిళలు..




**ఇల్లంతకుంట,ఆగస్టు 29 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచే మహిళా రైతులు యూరియా కోసం బారులు తీరారు.ఒక్కోరైతుకు ఒకే బస్తా యూరియా మాత్రమే ఇస్తున్నా, పంటకు అత్యవసరమైన దశలో యూరియా అందకపోతే దిగుబడి తగ్గిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రైతన్నల సమస్యల పట్ల అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని పలువురు మండిపడ్డారు.రైతుల సమస్యలపై అధికారులు,ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి యూరియా సరఫరా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మహిళలు విజ్ఞప్తి చేశారు.

## అల్వాల్ పరిధిలో రోడ్ల దుస్థితి ప్రజల తీవ్ర ఆగ్రహం




**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 28 మన వార్త :**అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో రహదారుల పరిస్థితి దయనీయంగా మారింది. వర్షపు నీరు గుంతల్లో నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ గుంతలు ప్రమాదకరంగా మారి చిన్న చిన్న ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి.రోడ్లు గుంతల మయం అల్వాల్, మచ్చ బొల్లారం, వెంకటాపురం డివిజన్లలో రహదారులు గుంతల మయంగా మారాయి. ఒకప్పుడు సజావుగా ఉన్న రహదారులు ఇప్పుడు వాహనదారులకు తలనొప్పిగా మారాయి. బైక్‌లు, ఆటోలు, కార్లు ప్రయాణించే సమయంలో బోల్తా పడే ప్రమాదం ఎక్కువైంది. స్కూల్ బస్సులు, యాంబులెన్స్‌లు కూడా ఈ రోడ్లపై నడవడం కష్టంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్యాచ్ వర్క్ ఫలితం లేకుండా పోయిందిస్థానిక కార్పొరేటర్లు, అధికారులు ప్యాచ్ వర్క్ చేపించినా అది తాత్కాలికంగానే నిలుస్తోంది. వర్షం కురిసిన వెంటనే ఆ ప్యాచ్ వర్క్ కరిగిపోవడంతో రోడ్లు మళ్లీ గుంతలతో నిండిపోతున్నాయి.ప్రతి సంవత్సరం ఇదే సమస్య కానీ శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదు" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదాల బారిన వాహనదారులు రెండు చక్రాల వాహనదారులు తరచూ గుంతల్లో బోల్తా పడుతున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండడంతో గుంతలు కనిపించకపోవడం ప్రమాదాలను మరింత పెంచుతోంది.ఆటోలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు నత్తనడకన కదలడంతో ట్రాఫిక్ జామ్‌లు సాధారణమయ్యాయి.వ్యాపారుల ఇబ్బందులు రోడ్ల అంచుల్లో వ్యాపారం చేస్తున్న చిన్న దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు నిలిచిపోవడంతో కస్టమర్లు రాకుండా పోతున్నారని వారు చెబుతున్నారు. మట్టి, బురద, చెత్త కారణంగా వాతావరణం అసౌకర్యంగా మారిందని వ్యాపారులు వాపోతున్నారు.ప్రజల డిమాండ్.శాశ్వత పరిష్కారం కావాలి ప్రజలు జిహెచ్ఎంసి అధికారులను శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలం వచ్చినప్పుడల్లా ప్యాచ్ వర్క్ పేరుతో తాత్కాలికంగా సరిపెట్టే విధానం వద్దని, నాణ్యమైన రహదారులు వేయాలని కోరుతున్నారు.ప్రతి సంవత్సరం వర్షం పడ్డ వెంటనే ఇదే దుస్థితి. వాహనాలు పాడవుతున్నాయి, ప్రమాదాలు పెరుగుతున్నాయి. కానీ అధికారులు మాత్రం నిర్లక్ష్యం చూపుతున్నారు. మాకు శాశ్వత రహదారి కావాలి అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మీ సేవ కేంద్రాలకు నోటిఫికేషన్ ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు :మర్రి రవీందర్ రెడ్డి



**మొయినాబాద్ ఆగష్టు 29:(మన వార్త ప్రతినిధి )** ఎట్టకేలకు మొయినాబాద్ ప్రజల విజ్ఞప్తి ని అర్థంచేసుకొని మొయినాబాద్ లో మీ సేవ కు మూడు నోటిఫికెషన్స్ ఇచ్చినందుకు కలెక్టర్ కి మరియు ప్రజా ప్రభుత్వానికి మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తుంది అని అన్నారు. నిరుద్యోగులకు ఇది మంచి అవకాశం. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు....

## నిజాంపేట మండలంలో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు...



**నిజాంపేట ఆగష్టు 29(మన వార్త ప్రతినిధి)** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కామారెడ్డి జిల్లా బీబీపేట పెద్ద చెరువు బుంగ పడడంతో చెరువు కట్ట ఏ క్షణంలో అయినా తెగిపోతుందనే నేపథ్యంలో ముందస్తు చర్యగా నిజాంపేట మండలంలోని అధికారులను ముంపు గ్రామాలు అయినటువంటి నస్కల్, రాంపూర్,నందగోకుల్,గ్రామాలకు తరలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాజిరెడ్డి మాట్లాడుతూ బిబిపేట చెరువు కట్ట ప్రమాదపు స్థాయిలో ఉన్నందున ఎంపీడీవో,రెవెన్యూ, పోలీస్ శాఖ సిబ్బంది కలిసి ముంపు గ్రామాల ప్రజలను నస్కల్ గ్రామంలోని హైస్కూల్ లో నివాసం ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ భారీ వర్షాలకు ఎవరు బయటకు రావద్దని అత్యవసర సమయం ఉంటేనే బయటికి రావాలన్నారు. బీబీపేట చెరువు వద్ద ఉన్నటువంటి బుంగను పూడ్చి వేసే పనిలో అధికారులు శ్రమిస్తున్నారని తెలిపారు. చెరువుకట్ట తెగిపోతే అల్లర్టుగా అన్ని శాఖల వారిని అందుబాటులో ఉంచారని ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు. అలాగే గ్రామ ప్రజలకు ఉదయం టిఫిన్ తో పాటు మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ ఐ ప్రీతి,ఇన్చార్జ్ ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి,కార్యదర్శిలు నర్సింలు,ప్రశాంత్ గౌడ్,మమత, గ్రామస్తులు లింగం గౌడ్ నగేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 30నాటికి తెలియజేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్....**

**హనుమకొండ ఆగస్టు 29(మనవార్త ప్రతినిధి):**జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని,ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.గ్రామపంచాయతీలో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల గురించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో 210 గ్రామపంచాయతీలు ఉన్నాయని,గ్రామపంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను గురువారం ప్రదర్శించామని పేర్కొన్నారు.ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటి వివరాలతో కూడిన సమాచారాన్ని అందజేయాలన్నారు.ఓటర్ల జాబితాపై గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలో ప్రతినిధులకు సూచించారు. మండల స్థాయిలో ఈనెల 30వ తేదీన మండల స్థాయిలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏ చిన్న సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాల స్వీకరణ పూర్తి చేసి తుది ఓటర్ల జాబితాను వచ్చే నెల రెండవ తేదీన ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో గ్రామపంచాయతీ ఓటర్లు 3,70,867ఉన్నారని,1986 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీలతోపాటు మున్సిపల్ పరిధిలో ఓటు ఉన్నవారిని గుర్తించి ఒకే చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని తొలగించాలని కోరుతూ ఆ జాబితాను బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి, కార్పొరేటర్ డాక్టర్ ఇండ్ల నాగేశ్వర్ రావు,తదితరులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి.శ్రీనివాస్ రావు,ఇండ్ల నాగేశ్వరరావు, నిశాంత్, ప్రభాకర్ రెడ్డి,రజినీకాంత్, ఎండి. నేహాల్,శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా,కొట్టె ఏసోబు, మణి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని నిమజ్జనానికి ప్రత్యేకంగా వాటర్ పాండ్ ఏర్పాటు



**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 29 (మన వార్త):** అల్వాల్ లోని 133 డివిజన్ కౌకూర్ ప్రాంత ప్రజల కోసం వినాయకుని నిమజ్జనానికి ప్రత్యేకంగా వాటర్ పాండ్‌ను ఏర్పాటు చేయించినందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావుకి కౌకూర్ ప్రజలంతా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సామాజిక సేవాకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్‌లోని మచ్చ బొల్లారం డివిజన్ మరియు కాంటోన్మెంట్ ప్రాంతాలకు కూడా ఉపయోగపడే విధంగా, కౌకూర్ బస్టాప్ ఎదుట ఉన్న ప్రదేశంలో వాటర్ పౌండ్ ఏర్పాటుకు కృషి ప్రధాన కారణమైంది.ఈ ప్రదేశంలో గతంలో గుంతలు ఉండేవి. ప్రతి గురువారం జరిగే కూరగాయల మార్కెట్ సమయంలో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగేది. ఆర్మీ సైన్యం ఈ స్థలాన్ని డెవలప్ చేయడానికి అనుమతి ఇవ్వకపోవడంతో సమస్య మరింత పెరిగింది.ఈ విషయాన్ని హనుమంతరావుకి తెలియజేసిన వెంటనే, సాంకేతికంగా ఆలోచించి వాటర్ పౌండ్‌ను ఏర్పాటు చేశారు. దాంతో కౌకూర్ పరిసరాల్లోని 31 కాలనీల ప్రజలు ప్రతి ఏడాది కలుషితం లేని నీటిలో గణేష్ నిమజ్జనం చేసుకునే అవకాశం పొందుతున్నారు.నిమజ్జనం అనంతరం కూడా ఈ ప్రదేశం వారానికోసారి జరిగే కూరగాయల మార్కెట్‌కు, రవాణా సౌకర్యాలకు అనుకూలంగా మారి ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తోంది.మైనంపల్లి హనుమంత్ రావు కృషితో ఏర్పడిన ఈ సదుపాయాలను కౌకూర్ ప్రజలు ఆనందంగా ఆస్వాదిస్తున్నారు. ఈ వాటర్ పౌండ్ ఏర్పాటులో సహకరించిన కార్పొరేటర్ జితేందర్ నాథ్, డిఈ మహేష్ కి కూడా కౌకూర్ ప్రజలు రుణపడి ఉంటారు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కిరణ్, శివరాజ్, మనిషి, కిషోర్, శ్రీనివాస్ మరియు జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## నీటమునిగిన పంట వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు...



**చిన్న శంకరంపేట ఆగష్టు 29 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలో గత నాలుగు రోజుల కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నాయి చెరువుల కింద వేసిన పంటలు చాలా గ్రామాలలో నీట మునిగాయి, ఈ సందర్భంగా నీటి ముగిసిన పంటల వివరాలను మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ మండల వ్యవసాయ విస్తీర్ణమి అధికారులతో కలిసి పంట నష్ట వివరాలను సేకరించారు, ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలో 550 మంది రైతులకు సంబంధించి 430 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు, పంట నష్టపోయిన వివరాలను సేకరించి పూర్తి నివేదికను జిల్లా అధికారులకు అందే చేయనున్నట్లు ఆయన అన్నారు, ఇంకా ఎవరైనా రైతులు తమ పంట పొలాలు నీడ మునిగినట్లు అయితే వాటి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు తెలియచేయాలని ఆయన రైతులను కోరారు.

## పాము కాటుకు గుర్తై చికిత్స పొందుతూ రైతు మృతి...



**చేగుంట ఆగష్టు 29 (మన వార్తా ప్రతినిధి)**
పాము కాటుకు గుర్రై చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది,ఈనెల 24వ తేదీన ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన రఘురాములు(49) తన వ్యవసాయ పొలం వద్ద పనులు చేస్తుండగా గుర్తు తెలియని పాము కాటు వేయడంతో అతని గాంధీ ఆసుపత్రికి తరలించారు, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చౌదరి రఘురాములు నేడు మృతి చెందినట్లు అతని భార్య చౌదరి పుష్ప ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన..



**జమ్మికుంట, ఆగస్టు 29( మన వార్త ప్రతినిధి):** వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం అధికారులు పరిశీలించారు. పట్టణంలోని నాయిని చెరువు వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ ఎండీ ఆయాజ్, ఇన్చార్జి ఏసిపి శ్రీనివాస్ జి, టౌన్ సిఐ రామకృష్ణ తోపాటు అధికారులు పరిశీలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో భక్తులు గణపతులు విగ్రహాలు నిమజన్నం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఉద్యోగ విరమణ సమాజ చైతన్యానికి బాటలు వేయాలి



**వరంగల్ ఆగస్టు29(మనవార్త ప్రతినిధి):**ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పకుండా ఉంటుందని అలాగే ఉద్యోగ సమయంలో వారు చేసిన సేవలు విరమణ అనంతరం గుర్తుచేసేలా ఉంటాయని దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల అల్యూమిని సంఘం సభ్యుడు విశ్రాంత ఉపాధ్యాయుడు సమ్మయ్య, సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలందించి ఆగస్టు చివరిన ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీర సాయి ప్రసాద్ అధ్యక్షతన ఉపాధ్యాయుడు అలుగునూరి సమ్మయ్య,నిర్మల దంపతులను పాఠశాల ఆవరణలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం బందు వర్గం సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు అల్యూమినీ సంగం సభ్యుడు సమ్మయ్య,సామాజిక వేత్త డా, పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అనేకమంది విద్యార్థులను చక్కగా తీర్చిదిద్ది వారికి ఉపాధ్యాయుడు గానే కాకుండా ఒక మార్గదర్శి గా,సమాజ హితం కోసం చెడాలవాటులను దూరం చేసి మంచి పౌరులుగా ఎదిగేందుకు అనేక కార్యక్రమాలు రూపొందించి అమలుపరిచిన గొప్ప ఉపాధ్యాయుడిగా పాఠశాలలో మిగతా ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన సమ్మయ్య సార్ ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజ హితం కోరి సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష పాలడుగుల నిర్మల, ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ కన్నెబోయిన నిశాంత్ ఇమ్మానియేల్ ప్రభాకర్ రాజేష్ లతోపాటు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో ఉద్యోగ విరమణ పొందుతున్న సమ్మయ్య సార్ గురించి కళా ప్రదర్శనలు ఇచ్చారు.ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ..



**జమ్మికుంట, ఆగస్టు 29( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పాతకాల శ్రీనివాస్ కుటుంబాన్ని15వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల అనిల్ పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పాతక్షాల శ్రీనివాస్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా కోరుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం సంతోషంగా ఉందని వార్డు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని రాబోయే రోజుల్లో వార్డు ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలపై స్పందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతకాల సతీష్,మైస రమేష్, పాతకాల అనిల్,బాణాల,సుధాకర్, కిషన్, అంజి,కమలాకర్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో పి సుజాతకు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



**కుత్బుల్లాపూర్, ఆగష్టు 29(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగత్‌గిరిగుట్టలో పున్నా రెడ్డి బీజేపీ నాయకుడి కుమారుడు ఉదయ్ (అంగవైకల్యం కలిగిన మూగ మరియు చెవిటి) నడుపుతున్న వాటర్ ప్లాంట్‌ను ఎమ్మార్వో అధికారులు, స్థానిక టిఆర్ఎస్ ఎమ్మెల్యే సహకారంతో రాజకీయ కక్షసాధింపుగా సీజ్ చేశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో పి సుజాతకు బిజెపి బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక అంగవైకల్యం ఉన్న వ్యక్తిని ఇలా లక్ష్యంగా చేసుకోవడం అన్యాయం అని అన్నారు.ప్రస్తుతం అదే ప్రాంతంలో నడుస్తున్న 40 వాటర్ ప్లాంట్లు యథావిధిగా పనిచేస్తుండగా, కేవలం ఉదయ్ ప్లాంట్‌ను మాత్రమే సీజ్ చేయడం ద్వంద్వ వైఖరి అని అన్నారు.ప్రత్యేకంగా ఇప్పుడు వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాలకు ఉచితంగా నీటి సరఫరా అందిస్తున్న సమయంలో రాజకీయ కారణాలతో ప్లాంట్‌ను సీజ్ చేయడం ఎంతవరకు సబబు అని అని ప్రశ్నించారు.ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్యే అన్నారు.బీజేపీ నాయకులు టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద డౌన్ డౌన్” అంటూ నినాదాలు చేశారు. అలాగే, స్థానిక బీజేపీ నాయకుడు కూడా టిఆర్ఎస్ నాయకులకు సహకరించడం బాధాకరమని అన్నారు.వెంటనే ఉదయ్ వాటర్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించి, ఆయనకు న్యాయం చేయాలన్నారు.లేదంటే, మిగిలిన 40 ప్లాంట్లను కూడా సీజ్ చేయాలి అని అన్నారు.అలాగే, మా డిమాండ్ నెరవేర్చని పక్షంలో రాబోయే మంగళవారం ఉదయం ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, పులి బలరాం, భీమ్ రాజ్, పున్నా రెడ్డి, శ్రీరాములు, మహేష్, నల్ల జై శంకర్ గౌడ్, సాయి నేత, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు-29 ( మన వార్త ప్రతినిధి )** సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 12 మండలాల పరిధిలో 260 గ్రామ పంచాయతీ లలోని 2268 వార్డులలో 3,52,134 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేసి గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంటించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2268 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. 600 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేస్తున్నామని ,జిల్లా ఎక్కడైనా అదనపు పోలింగ్ కేంద్రం అవసరమంటే వివరాలు అందిస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, డివిజనల్ పంచాయతీ అధికారి నరేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## గల్లంతైన వ్యక్తి ఆచూకీ ఆపరేషన్ టీం...



**గంభీరావుపేట ఆగస్టు 29 మన వార్త ప్రతినిధి..**
గత కొన్ని రోజులుగా కామారెడ్డి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నర్మల డ్యాం కు అకస్మాత్తుగా చాలా వరద నీరు రావడం జరిగింది, గంభీరావుపేట మండలం నర్మల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య తండ్రి పోచయ్య 43 సంవత్సరాలు కులం ముదిరాజ్ అను అతడు తేదీ 27-08-25 రోజున అందాద 06.30 గంటల ప్రాంతంలో పశువుల మేత నిమిత్తం అటువైపుగా వెళ్ళినాడు ఇట్టి నీటి ప్రవాహంలో అతడు ప్రమాదవశాత్తు కాలుజారి వరద నీటిలో కొట్టుకొని పోయినాడు ఇతని ఆచూకీ తెలుసుకొనుటకు గాను జిల్లా కలెక్టర్, మరియు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, గాలింపు చర్యలో భాగంగా రెవెన్యూ శాఖ నీటి పారుదల శాఖ, పోలీసు వారు మరియు ఎస్ డి ఆర్ ఎఫ్ టీమ్, దీనిలో బాగంగా ఒక్కో టీమ్ లో ఆరుగురు వ్యక్తులుగా, మొత్తం ఐదు బృందాలుగా నర్మల గ్రామం నుండి గంభీరావుపేట వరకు మొదటి బృందం దీనికి గంభీరావుపేట ఎమ్మార్వోనాయకత్వం, గంభీరావుపేట నుండి మల్లారెడ్డిపేట గ్రామం వరకు రెండో బృందం దీనికి గంభీరావుపేట ఎస్సై నాయకత్వం, మల్లారెడ్డిపేట నుండి వెంకటాపూర్ వరకు మూడో బృందం దీనికి ఆర్య ఐ నాయకత్వం, వెంకటాపూర్ నుండి సిరిసిల్ల వరకు నాలుగో బృందం దీనికి మోతీరాం ఎస్సై నాయకత్వం, సిరిసిల్ల నుండి మధ్య మానేరు జలాశయం వరకు 5వ బృందం దీనికి ఆర్య ఐ నాయకత్వం, మొత్తం ఐదు బృందాలుగా ఏర్పడి భద్రత బలగాలు అతని గూర్చి వెతుకుతున్నారు. దీనిలో బాగంగా నర్మల పరీవాహక ప్రాంత రైతులకు, ప్రజలకు కూడా వారికి ఎక్కడైనా పంపుకాడి నాగయ్య ఆచూకీ తెలిస్తే సంబదిత పోలీసు స్టేషన్ కు మరియు రెవెన్యూ అధికారులకు తెలియజేయవలసిందిగా, ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, బి. శ్రీనివాస్ తెల్పినారు.

## ఎస్సీ,ఎస్టీ కేసుల్లోసమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతాం



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ ఆగస్ట 29(మనవార్త ప్రతినిధి):**జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లాలో నమోదైన ఎస్సీ,ఎస్టీ కేసుల వివరాలు,తీసుకున్న చర్యలు,పరిహారం తదితర అంశాలపై అధికారులు,కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు వెల్లడించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశం ప్రతి మూడు నెలలకోసారి నిర్వహిస్తామన్నారు.సమావేశంలో చర్చించిన అంశాలను ఎజెండాలో పొందుపర్చుతామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి. గణేష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి,ఈవి శ్రీనివాస్ రావు,చుంచు రాజేందర్,సింగారపు రవిప్రసాద్,హరి జవహర్ లాల్,రడపాక పరంజ్యోతి,ఆర్డీవో రాథోడ్ రమేష్,డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఏసిపిలు,తహసీల్దార్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల లో జాతీయ క్రీడా దినోత్సవం



**వేములవాడ ఆగస్టు 29 (మన వార్తా ప్రతినిధి)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్లలో జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని బాలికలకు100 మీటర్స్, షాట్ పట్, బాలురకు 200 మీటర్స్, షాట్ పట్ విభాగంలో క్రీడా పోటీలను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి శ్రీధర్ రావు పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హాకీలో దేశానికి ప్రాతినిధ్యము వహించి మూడుసార్లు ఒలంపిక్ లో భారతదేశానికి బంగారు పతకాన్ని అందించిన ధ్యాన్చంద్ గురించి విద్యార్థులకు వివరిస్తూ,ధ్యాన్ చంద్ గారి జన్మదిన సందర్భంగా ఆగస్టు 29వ తేదీని భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవం గా ప్రకటించారని తెలిపారు.. క్రీడా పోటీల ద్వారా క్రీడాకారులలో దేహదారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసం ,క్రీడాకారుల మధ్య స్నేహ భావం పెంపొందుతుంది. బాలికల భాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ బహుమతి కే హర్షిని బీకాం ఫైనల్ ఇయర్ , ద్వితీయ బహుమతి ఎల్ గౌరీ బిఎస్సి ఫస్ట్ ఇయర్ , షార్ట్ పట్ విభాగంలో ప్రథమ బహుమతి కే హర్షిని బీకాం ఫైనల్ ఇయర్ , ద్వితీయ బహుమతి ఎల్ గౌరీ బిఎస్సి ఫస్ట్ ఇయర్ బాలుర విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ బహుమతి ఎస్ విష్ణు బిఏ ఫైనల్ ఇయర్ , ద్వితీయ బహుమతి ఎం శశికుమార్ బిఎ ఫస్ట్ ఇయర్ , షార్ట్ పుట్ విభాగంలో ప్రథమ బహుమతి ఎం శశికుమార్ బిఎ ఫస్ట్ ఇయర్ , ద్వితీయ బహుమతి డి అజయ్ బీకాం ఫైనల్ ఇయర్ ఈ పోటీలలోవిజయం సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ టి శంకర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ టి లావణ్య ఉపన్యాసకులు శకుంతల, డాక్టర్ కృష్ణ ప్రసాద్ డాక్టర్ కరుణ, జె నరసయ్య, డాక్టర్ శారద, బాబా తదితరులు పాల్గొన్నారు.

## విద్యవైద్యానికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీట...



**-ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన విద్యాబోధన...**
**-ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి టీచర్లు కృషి చేయాలి....**
**-విద్యార్థులకి స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**
పభుత్వం విద్య , వైద్యానికి పెద్ద పీట వేసిందని , ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన విద్యాబోధన అందిస్తున్నారని , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్ర వారం రోజు వంగపల్లిలోయాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థులకి స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.ప్రభుత్వ స్కూల్స్ ను బలోపేతం చేయడానికి టీచర్లు కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం కలిగేలా ఉపాధ్యాయులు బోధనలు అందించాలన్నారు.గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు కూడా వాళ్ళ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం విద్యా ,వైద్యం పైనే దృష్టి సారించింది అ దిశ గా అ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు ప్రభుత్వ బడిలో కూడా ఇంగ్లీష్ మీడియం ఉందని , ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధనను విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు అనుభవం కలిగి ఉన్నారన్నారు. విద్యార్థినీ , విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యతతో కూడిన రుచి కరమైన భోజనం కూడా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లకు ఎమర్జెన్సీ శిక్షణ తరగతులు



**హనుమకొండ ఆగస్టు29(మనవార్త ప్రతినిధి):**ఎస్ డి ఎల్ సి కే యు అకాడమిక్ కాన్ఫరెన్స్ హాల్లో జీవీకే ఈఎంఆర్ఐ 108 ఉద్యోగులకు వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం మాన్ని అనుమకొండ జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ అల్లం అప్పయ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎక్కడ ఆపద సంభవించిన గుర్తొచ్చేది 108 అంబులెన్స్ ఈ అంబులెన్స్ లో పనిచేస్తున్న సిబ్బంది మానవసేవే మాధవ సేవగా భావించి ఎంతోమంది విలువైన ప్రాణాలను కాపాడారు అని అభినందించారు .ఈ సందర్భంగా ఎమర్జెన్సీలో శత గాత్రులను ఇలా కాపాడాలో మరియు గోల్డ్ ఇన్ అవర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు మెరుగైన అత్యవసర చికిత్సను అందించాలని సూచించారు మరియు 108 ఉద్యోగులు ప్రతిరోజు ఎండనక వాననక రాత్రి అనక ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తున్నందుకు ప్రశంసించారు ఇంకా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఎప్పటికప్పుడు శిక్షణ అవసరమని చెప్పారు మరియు ఎక్కడైనా విపత్తు సంభవించిందంటే అక్కడ 108 ఉద్యోగులు ట్రై ఏజ్ అనే మెడికల్ పదాన్ని ఉపయోగించి కేటగిరి వారిగా విభజించి ఎవరైతే ప్రాణాపాయ స్థితిలో ఉన్నారో వారికి కొన్ని కోడ్లను ఇచ్చి మరి ప్రాణాలు కాపాడాలని చెప్పారు మరియు ఉత్తమ ఎమర్జెన్సీ టెక్నీషియన్లకు స్టార్ అవార్డును అందించారు.నేషనల్ ఎమర్జెన్సీ లెర్నింగ్ సెంటర్ నుండి వచ్చిన ట్రైనర్ గజేందర్ ని ప్రత్యేకంగా అభినందించారు డాక్టర్ అప్పయ్య ఈ కార్యక్రమంలో వరంగల్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ గారు హనుమకొండ జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్ మరియు వరంగల్ జిల్లా మేనేజర్ భరత్ కుమార్ ములుగు జిల్లా మేనేజర్ రాజ్ కుమార్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ గణనాథుని దర్శించుకున్న ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు



**వేములవాడ ఆగస్టు 29 (మన వార్త ప్రతినిధి)**
వేములవాడ పట్టణం తిప్పాపూర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, వారి సిబ్బందితో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఎస్సైని శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్ఐ సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి రాజు, కార్యదర్శి అక్కెనపల్లి శ్రీను, కోశాధికారి ఎస్కే సాబీర్, పులివెందుల మల్లేశం, నలిగేటి లింగయ్య బొడ్డు లక్ష్మణ్, షేక్ యూసఫ్, ఎస్ డి అన్వర్, ఎస్ డి మునుస్ , సందెల దేవయ్య బొజ్జ సోజన్, దుంపట్ల నరసయ్య ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం



**-ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ...**
**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 29 ( మన వార్త ప్రతినిధి)**
ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, నీటి పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు. నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ



**వేములవాడ ఆగస్టు 29 (మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ చౌక్ లోగణేష్ నవరాత్రుల సందర్భంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో రెండవరోజు కూడా పార్టీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ సినియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ ప్రజలందరికి విఘ్నాలు తొలగి ఆందరూ సంతోషంగా ఉండాలనీ ఆ వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు ప్రతి రోజు ఆన్నదాన కార్యక్రమం ఉంటుందనీ వినాయక నిమజ్జనం దాకా కొనసాగుతుందని తెలిపారు.ప్రతి రోజు అన్నప్రసాదం కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహిస్తున్నా సీనియర్ నాయకులు నరాల దేవేందర్,యాదగిరి ప్రసాద్ రావు,వెంగళ శ్రీకాంత్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి నాయకులు నీరటి మల్లేశం,మంతెన సందీప్,దుర్శట్టి ప్రేమ్ చారీ,మహేందర్ యాదవ్,తిరుపతి,ప్రమోద్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి...



**-ఎవరైనా డబ్బులు ఇస్తే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామంటే తన దృష్టికి తీసుకురండి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రోజు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో రాయగిరి 3 , 4 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. మున్సిపాలిటీ లో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని , ఇప్పటి వరకు ఎంత మేర నిర్మాణ పనులు జరిగాయని , నిర్మాణపు పనులు జరిగినంతవరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. లబ్ధిదారులు అందరూ కూడా ఇండ్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. డబ్బులు మీ ఖాతాల్లో ప్రతి సోమవారం జమ అవుతాయని తెలిపారు. గ్రామంలో ఎవరు అయినా ఇందిరమ్మ ఇండ్ల ఇప్పిస్తాం వెంటనే డబ్బులు వేయిస్తాం అని డబ్బులు అడిగితే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలి అన్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆదిదేవుడి ఆశీస్సులతో విఘ్నాలను అధిగమించాలి...



**- వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం...**
**దేవరకద్ర,ఆగస్టు29(మన వార్త ప్రతినిధి)** ఆదిదేవుడిగా భక్తుల నీరాజనాలు అందుకునే వినాయుడి ఆశీస్సులతో విఘ్నాలను అధిగమించుదామని ఇందుకోసం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకుందామని నాని బుల్ యూత్ పిలుపునిచ్చారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయపల్లి గ్రామంలో నాని బూల్ యూత్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అంజనేయ స్వామి ఆలయం దగ్గర వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు.వినాయక ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ప్రతి రోజు భక్తిశ్రద్ధలతో భగవంతుని పూజిస్తూ భజన పాటలు ఆలపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ యువకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేషెంట్లకు వైద్యులు మెరుగైన వైద్య సేవలను అందించాలి...



**-వైద్యులకు సిబ్బందికి ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**
వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు వైద్యులు , సిబ్బంది అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్ర వారం రోజు యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాగిరిపల్లిలోని హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈరోజు ఎంత మంది పేషెంట్లు ఓపి వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. సబ్ సెంటర్ కి జ్వరాలతో పేషెంట్లు వస్తున్నారా..అని ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని , మలేరియా , డెంగ్యూ , టైఫాయిడ్ వంటి జ్వరాలు గుర్తిస్తే వెంటనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న బ్రిడ్జి,రోడ్లను, కాలువలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి...



**రామాయంపేట ఆగష్టు 29 (మన వార్త ప్రతినిధి)**
రామాయంపేట మండలంలోని కట్రియల్ నుండి పర్వతపూర్, కిషన్ తండా గ్రామాలకు వెళ్లే దారి అకాల వర్షాలకు పూర్తిగా ధ్వంసమైన రోడ్డును,పుష్పలవాగు బ్రిడ్జి ను,కోతకు గురైన కాల్వలను, నీట మునిగిన పంట పొలాలను పార్టీ నాయకులతో కలసి మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ శుక్రవారం పరిశీలించారు.అనంతరం క్యాట్రియల్ గ్రామంలో దగ్ధమైన పూరి గుడిసెను, తెగిన చెరువు కట్టను, అలుగును పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..వర్షానికి దెబ్బతిన్న రోడ్లను,కోతకు గురైన కాల్వలను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మాజీ సర్పంచ్ లు మైలారం. శ్యామ్, సుభాష్ రాథోడ్, స్వామి,నాయకులు శ్రీశైలం రెడ్డి, ఉమామహేశ్వర్, సుభాష్, కిషన్, ఈశ్వర్,శంకర్, విజయ్ ,రాజు, బిక్షపతి, సత్యపాల్, ప్రభాకర్, కుమార్, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలను కొట్టిపారేసిన వైష్ణవోదేవి బోర్డు

మొదటి పేజీ తరువాత...

అయితే త్రికూట పర్వతాల్లో జరిగిన ప్రాణ నష్టం గురించి మాత్రం బోర్డు ఎటువంటి వివరాలను ప్రకటించలేదు. కాట్రా బెల్ట్ రూట్లో ఉన్న త్రికూట పర్వత శ్రేణుల్లో క్లౌడ్‌బస్ట్ వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 34 మంది యాత్రికులు చనిపోయారు. మరో 18 మంది గాయపడ్డారు. వాతావరణ హెచ్చరికలు పట్టించుకోకుండా యాత్రను కొనసాగించినట్లు గురువారం పలు మీడియాల్లో కథనాలు వెల్లబడ్డాయి. యాత్రికుల భద్రత గురించి ఏమాత్రం బాధ్యత లేదని ఆరోపించారు. ఆగస్టు 26వ తేదీన జరిగిన విపత్తు పట్ల తీవ్ర బాధను వ్యక్తం చేస్తున్నట్లు బోర్డు తెలిపింది. మీడియా కథనాలను బోర్డు తప్పుపట్టింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొన్నది. ఆగస్టు 26వ తేదీన ఉదయం 10 గంటల వరకు యాత్ర మార్గం క్లియర్‌గా ఉందన్నారు. ఆ సమయంలో యాత్ర నార్మల్‌గా జరిగినట్లు చెప్పారు. హెలికాప్టర్ సేవల్ని కూడా కొనసాగించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టాఫ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ టాస్క్ ఫోర్స్.. యాత్రికుల మార్గంలో పహారా కాసినట్లు బోర్డు తెలిపింది. స్వల్ప స్థాయి వర్షాలు పడనున్నట్లు హెచ్చరిక రావడంతో తక్షణమే రిజిస్ట్రేషన్లను ఆపేశామన్నారు. అప్పటికే చాలా మంది యాత్రికులు తమ యాత్రను పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. వేలాది మంది యాత్రికులు కాట్రా చేరుకున్నారు. కాట్రా నుంచి అర్ధ్‌కువారి కొత్త మార్గాన్ని ఆగస్టు 24వ తేదీ నుంచే మూసివేశారు.

## భద్రాచలం వద్ద గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 29 (మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.

## కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంచిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**శ్రీరంగాపురం ఆగస్టు 29 : (మన వార్త ప్రతినిధి)**
శ్రీరంగాపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మేఘారెడ్డి శుక్రవారం రోజు పంచడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అందరూ పేదలను అన్ని రకాలుగా ఆదుకుంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## గణపతికి ప్రత్యేక పూజలు..



**జమ్మికుంట, ఆగస్టు 29( మన వార్త ప్రతినిధి):**
గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని 21 వ వార్డ్ లో విశ్వర ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశ్ విగ్రహానికిమున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు,రాధిక దంపతులు,వారి కుమారుడు తక్కళ్లపల్లి అభినయ్ రావు ప్రత్యేక పూజలు చేశారు.

## మెదక్ సిద్ధిపేటకు ఆర్టీసీ బస్సులు బంద్...



**నిజాంపేట ఆగస్టు 29 (మన వార్తా ప్రతినిధి)**
భారీ వర్షాల నేపథ్యంలో నందిగామ గ్రామం వద్ద బ్రిడ్జి కూలిపోవడం వల్ల మెదక్ నుంచి సిద్ధిపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సులు నిలిపి వేశారు. మెదక్ నుంచి సిద్ధిపేటకు వెళ్లే ప్రయాణికులు అత్యవసర సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు.నీటి ప్రభావం తగ్గిన వెంటనే ప్రత్యామ్నాయంగా ఆర్అండ్‌బీ అధికారులు తాత్కాలిక రోడ్డును వేయించి రవాణాను పునరుద్ధరిస్తామన్నారు.

## మేరు కుల మఠంలో పూజలు చేసిన ప్రభుత్వ విప్ పిఆర్ఓ...



**-ఆదిమూలం సురేష్.....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ జటగిరి శంకర దాసమయ్య స్వామి వారి మేరు మఠం ఆలయంలో బోలా శంకరుడైన శివుడికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య పిఆర్ఓ ఆదిమూలం సురేష్. ఈ సంధర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలందరితో పాటు మేరు కుల బంధువులాంత సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిమూలం వీరస్వామి , ది కొండ వెంకటేశం తోపాటు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సినీ హీరో నాగార్జున జన్మదిన వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 29( మన వార్త ప్రతినిధి):**
తెలుగు సినిమా హీరో అక్కినేని నాగార్జున 66వ జన్మదిన వేడుకలను పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్లో నాగార్జున అభిమాని డాన్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సినిమా ఇండస్ట్రీలో నూతన దర్శకులను ప్రోత్సహిస్తున్న మంచి మనసున్న వ్యక్తి రానున్న రోజుల్లో సందేశాత్మక సినిమాలు చేస్తూ గొప్ప పేరు ప్రతిష్టలు పొందాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజి, తాటిపల్లి సునీల్ కుమార్, ఎల్క పెల్లి రాజేష్, రామంచ శ్రీకాంత్, పొనగంటి సురేష్, కుమార్, ప్రశాంత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**శ్రీరంగాపురం ఆగస్టు 29 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్ర పరిధిలోని జానంపేట గ్రామంలో గుంటి వేణు మాతృమూర్తి దశదినకర్మలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.అలాగే మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి అందువలన అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వనం రాములు,శ్రీరంగాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజ్,జానంపేట మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ శివసాగర్ మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రాచకొండ సిపి సుడిగాలి పర్యటన...



**-బీబీనగర్ పెదచెరువు గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ఆరా...**
**-నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలిని పోలీస్ ఇబ్బందిగా సూచించిన సిపి సుధీర్ బాబు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లాలో శుక్రవారం రోజు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ సుడిగాలి పర్యటన నిర్వహించిన అనంతరం బీబీనగర్ పెద్ద చెరువును సందర్శించి గణేష్ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నిమర్జన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సలహాలు సూచనలు , సలహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీలు ఆక్షాన్స్ యాదవ్ , అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ , ఏసీపీ రాహుల్ రెడ్డి , ట్రాఫిక్ డీసీపీ మనోహర్ , ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి , బీబీ నగర్ సిఐ ప్రభాకర్ రెడ్డి , ట్రాఫిక్ భువనగిరి సీఐ మధుసూదన్ రెడ్డి , ఎస్సై రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ఘనంగా కళ్యాణ మహోత్సవం



**వేములవాడ ఆగస్టు 29 (మన వార్త ప్రతినిధి)**
వేములవాడ పట్టణంలోని స్థానిక వాసవి నగర్ గణనాయక ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో లంబోదరుడికి సిద్ధి బుద్ధి వినాయక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నుంచి పురవీధుల గుండా వాసవి నగర్ వరకు పల్లకి లో స్వామివారిని ఊరేగింపుగా మంగళ వాయిద్యాలతో భక్తజనంతో స్వామివారి పల్లకిని తీసుకురావడం జరిగిందిఅనంతరం వినాయక మండపంకి చేరుకున్న తర్వాత అంగరంగ వైభవంగా అనేకమంది భక్తుల మధ్య భజనలతో వేదమంత్రాల ఉచరణ మధ్య సిద్ధి బుద్ధి సమేత వినాయక కళ్యాణ మహోత్సవం జరిగిందిఈ కార్యక్రమంలో గణనాయకాయ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మరియు 17వ వార్డు కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ రత్న కుమారి వీడ్కోలు సమావేశం..



**జమ్మికుంట, ఆగస్టు 29( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న హెల్త్ సూపర్వైజర్ డాక్టర్ రత్న కుమారి పదవీ విరమణ వీడ్కోలు సమావేశం పట్టణంలోని ఓ ఫ్యాంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించారు. అమే ఉద్యోగ జీవితం, చదివిన చదువుకు సార్ధకత చేకూర్చేందుకై 1991 మార్చి 22 లో ప్రథమ నియామకం ఖమ్మం జిల్లా వేంసూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తుమ్మూరు నందు రుజువు కాబడినారు. రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ పై బదిలీ కాబడి భద్రాద్రి కొత్తగూడెం జిలా సింగభూపాలెం, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరారు. 16 సంవత్సరాలు సుదీర్ఘకాలం అక్కడి పల్లె ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. సూర్యోదయముతో తోటలోని పుష్పములు విచ్చుకున్నట్లుగా రత్నకుమారి ని చూడగానే స్వస్థత పొందేవారు అక్కడి ప్రజలు. 2010 లో ప్రభుత్వ ఆదేశానుసారము బదిలీ కాబడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రేగళ్ళ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర %బా/జ% కారుకొండ రామారం లో చేరారు. 6 సంవత్సరాలు అక్కడ ప్రజలకు మనసా వాచా కర్మణా సేవలందించి ఆత్మీయమైన అంతరంగాలను ఆవిష్కరించారు. 2016 సెప్టెంబర్ 16 లో ప్రమోషన్ పొంది, అదే నెల 18 న పెద్దపల్లి జిల్లా. జూలపల్లి మండలం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హెల్త్ సూపర్ వైజర్ గా చేరారు. ఆత్మీయమైన అంతరంగాలని ఆవిష్కరించి, అద్భుతమైన సేవలు అందించి 2020 లో బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరారు. ప్రాణముకన్నా కర్తవ్యమేమిన్న అనే భావనతో 2020 లో వచ్చిన కరోనా మహమ్మారిని ఎదుర్కొని వందలాది మంది రోగులను పరీక్షించి వారిలో ధైర్యాన్ని నింపి అమ్మలా ఆదరించిన మహోన్నత వ్యక్తి రత్నకుమారి, ప్రభుత్వము తెచ్చిన జీ.వో. 317 ద్వారా బదిలీ కాబడి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2022 జనవరి 02 లో చేరి 2025 ఆగస్టు 31 వరకు సుఖము కన్నా బహు జనహితమే మిన్న అనే భావనతో సేవలు అందించి ఉద్యోగ విరమణ చేస్తున్నా సందర్భంగా ఘనంగా ఆత్మీయ వీడుకోలు సమావేశం నిర్వహించారు.ఈ పదవి విరమణ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు,పి ఓ ఎం సి హెచ్ సన జవేరియా, వైద్యాధికారులు డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్,మరియు ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్,హెల్త్ ఎద్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ ఎమ్మార్వో ఆఫీస్ లో ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 29, మనవార్త.**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ తాసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనికి నిర్వహించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి. రెవిన్యూ సదస్సులో, భూభారత సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా సత్వరమే జారీ చేయాలని కార్యాలయ సిబ్బందికి తెలిపారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లు జారీ అయ్యేలా చూసుకోమన్నారు. పరిపాలన పరమైన ఫైళ్లను పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. తదుపరి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎమ్మార్వోను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్ తో కలిసి ఎదలబాద్ చెరువులోని వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తాసిల్దార్ రజని, డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, సర్వేయర్ రూప, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నా రెండు ప్రపంచాలు ఒకే చోటుకు చేరాయి...



మెగా డాటర్ నిహారిక నిర్మాతగా ఇండస్ట్రీలో రాణిస్తోంది. తన మొదటి మూవీ 'కమిటీ కుర్రాళ్ళు' సూపర్ హిట్ కావడంతో అమ్మడు రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ప్రస్తుతం నిహారిక తన రెండో ప్రాజెక్ట్ మ్యాడ్ ఫేమ్ సంగీత్ శోభన్ తో చేస్తోంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమా పనులతో పాటు నిహారిక ఓ వంటల కార్యక్రమాన్ని కూడా స్టార్ట్ చేస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. ఈ క్రమంలో.. తాజాగా, నిహారిక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ గుడ్ న్యూస్ ప్రకటించింది. "నా రెండు ప్రపంచాలు ఒకే చోటుకు చేరాయి. ఒకటేమో కెమెరా ముందుకు వచ్చాను.. అందుకోసం తయారయ్యాను. డ్యాన్స్ చేశాను.. చాలా సరదాగా ఉన్నాను. మరొకటేమో నా ప్రొడక్షన్ హౌస్‌లో రెండు సినిమా తెరకెక్కుతోంది. ఆ మూవీకి సంబంధించిన పనులు చూసుకుంటున్నాను. యాక్టింగ్, ప్రొడక్షన్ ఈ రెండూ నా చాలా ఇష్టం. వీటిల్లో ఏది ఎక్కువ అని చాలామంది అడుగుతుంటారు. నిజయితీగా నిజం చెప్పాలంటే నేను ఏదో ఒకదాన్ని అస్సలు ఎంపిక చేసుకోలేను. యాక్టింగ్ నా ఫ్యాషన్.. ప్రొడ్యూస్ చేయడం నేను ఎదగడానికి తోడ్పడింది. అందుకోసం నేను చాలా కష్టపడ్డాను కాబట్టి రెండు ముఖ్యంగా. నిన్న అదే రుజువైంది. మాటల్లో చెప్పకపోయినా చేతల్లో తెలిసిపోయింది. ఓ రియాలిటీ షోకు గెస్ట్‌గా వెళ్లి కెమెరా ముందు కనపడ్డాను. ఆ పక్కనే ఉన్న బిల్డింగ్‌లో ది ఎలిఫెంట్ పిక్చర్ ఆఫీసుకు వెళ్లి నిర్మాతగా వ్యవహరించాను. నా జర్నీ అంతా ఒక్కసారిగా కళ్లముందు తిరిగేసరికి మనసు సంతోషంతో ఉప్పొంగుతోంది" అని రాసుకొచ్చింది. అలాగే ఓ వీడియోను కూడా షేర్ చేసింది. దీంతో అది చూసిన నెటిజన్లు సూపర్ అని కంగ్రాట్స్ చెబుతున్నారు. అలాగే తన రెండో సినిమాలో ఆమె కీలక పాత్రలో నటిస్తోంది కావచ్చని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఏఎం రత్నంతో..
## పవన్ కళ్యాణ్ మరో సినిమా



ఈ ఏడాది భారీ అంచనాల నడుమ విడుదలై బాక్స్ ఆఫీస్ వద్ద ఘోరమైన డిజాస్టర్ ఫ్లాప్ గా నిల్చిన చిత్రాల్లో ఒకటి 'హరి హర వీరమల్లు'. ఈ సినిమా షూటింగ్ ఎన్ని ఇబ్బందులను ఎదురుకొని జరిగిందో మనమంతా చూసాము. సుమారుగా ఆరేళ్ళ నుండి సెట్స్ మీద ఉన్న ఈ సినిమా, ఒక్క ఈ ఏడాది లోనే నాలుగు సార్లు వాయిదా పడడం తో మామూలు ఆడియన్స్ లో ఈ సినిమా పై నమ్మకం పోయింది. కేవలం అభిమానుల సహకారం తో ఓపెనింగ్స్ ని తెచ్చుకున్న ఈ సినిమా, డిజాస్టర్ టాక్ కారణంగా ఫుల్ రన్ పై ఘోరమైన ప్రభావం పడింది. ఫలితంగా 75 కోట్ల రూపాయిల షేర్ క్లోజింగ్ తోనే ఈ చిత్రం సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కానీ ఆయనకీ ఎలాంటి నష్టం రాలేదని, ఈ చిత్రం డైరెక్టర్, రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ ఒక ఇంటర్వ్యూ లో తెలిపాడు. సినిమా విడుదలకు ముందే థియేట్రికల్ం నాన్ థియేట్రికల్ బిజినెస్ తో బ్రేక్ ఈవెన్ అయిపోయామని, మాకు ఎలాంటి నష్టం రాలేదని చెప్పుకొచ్చాడు. 'హరి హర వీరమల్లు' సీక్వెల్ చేస్తామో లేదో ఇప్పుడే చెప్పలేము కానీ, ఎఎం రత్నం కాంబినేషన్ లో మరో సినిమా కచ్చితంగా పవన్ కళ్యాణ్‌తో ఉంటుంది అనే సంకేతం ఇచ్చాడు. ఇండస్ట్రీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం కూడా ఎ.ఎం రత్నం పవన్ కళ్యాణ్ తో మరో సినిమా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడట. ఈసారి ఒక మంచి టాప్ డైరెక్టర్ తో ఒక కమర్షియల్ సినిమా చెయ్యాలనే ప్లాన్ లో ఉన్నాడట. మరి ఎవరు ఆ టాప్ డైరెక్టర్?, ఎప్పుడు ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్తుంది అనే దానిపై ప్రస్తుతానికి ఎలాంటి క్లారిటీ లేదు. అయితే 'హరి హర వీరమల్లు' చిత్రానికి 200 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్ తో నిర్మించానని విడుదలకు ముందు ఎఎం రత్నం అనేక ఇంటర్వ్యూస్ లో చెప్పుకొచ్చాడు. కానీ సినిమా చూసిన తర్వాత అంత బడ్జెట్ కచ్చితంగా అయ్యి ఉండదని స్పష్టంగా తెలుస్తుంది. ముఖ్యంగా సెకండ్ హాఫ్ లో చూపించిన గ్రాఫిక్స్ కి 200 కోట్ల బడ్జెట్ అంటే చిన్న పిల్లవాడు కూడా నవ్వుతాడు.

# 'మిరాయ్'తో క్లాష్ కు సిద్ధమేనా?



గత ఏడాది సంక్రాంతికి సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమా 'గుంటూరు కారం' మీదే అందరి కళ్లూ నిలిచాయి. కానీ చివరికి 'హనుమాన్' సంక్రాంతి విజేతగా నిలిచింది. మహేష్ సినిమా మీద ఇది రెట్టింపు వసూళ్లు సాధించడం విశేషం. కంటెంట్ ఈజ్ ద కింగ్ అని రుజువు చేసిన చిత్రమది. ఆ సినిమాతో తేజ సజ్జా స్టార్ హీరో అయిపోయాడు. అవకాశాలు వెల్లువెత్తాయి. కానీ అతను మాత్రం అన్నింటినీ ఒప్పుకోకుండా 'మిరాయ్' చిత్రం మీద ఫోకస్ పెట్టాడు. ముందు ఇదేదో చిన్న సినిమా అనుకున్నారు కానీ.. 'హనుమాన్' తర్వాత తేజకు సరైన ఫాలో అప్ అనిపించేలా దీన్ని పీపుల్స్ మీడియా సంస్థ భారీగానే తీర్చిదిద్దింది. టీజర్ చూసినపుడే ఇది వేరే లెవెల్ సినిమా అనిపించింది. ఇప్పుడు ట్రైలర్‌తో సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. మధ్యలో సినిమా ఆలస్యం అవుతుండడం.. కొత్త కంటెంట్ రాకపోవడం.. రిలీజ్ డేట్ మారడం వల్ల 'మిరాయ్'కి హైప్ కొంచెం తగ్గింది. కానీ ట్రైలర్‌తో మళ్లీ కావాల్సిన హైప్ వచ్చేలాగే ఉంది. పైగా టీం కూడా పెద్ద ఎత్తున పాన్ ఇండియా స్థాయిలో ప్రమోషన్లు చేయడానికి రెడీ అవుతోంది. 'హనుమాన్' కేవలం కంటెంట్‌తోనే ఆడింది. కానీ 'మిరాయ్'లో కంటెంట్ బలంగా కనిపిస్తోంది. అదే సమయంలో మారిన తేజ ఇమేజ్ ప్లస్ అవుతోంది. మంచు మనోజ్ విలన్ పాత్ర చేయడం దీనికి మరింత ఆకర్షణ చేకూరుస్తోంది. కాబట్టి 'మిరాయ్'ని ఎంతమాత్రం తేలిగ్గా తీసుకునే పరిస్థితి లేదు. దీనికి పాజిటివ్ టాక్ వస్తే బాక్సాఫీస్ నంబర్లు ఆశ్చర్యపరిచేలా ఉండొచ్చు. సెప్టెంబరు 12న రావాలనుకున్న మిగతా చిత్రాలు దీన్ని చూసి కచ్చితంగా భయపడ్డాల్సిందే.

# నిఖిల్ వేగం పెంచాల్సిన టైమొచ్చింది



యూత్ హీరో నిఖిల్ ఈ మధ్య బొత్తిగా కనిపించడం లేదు. కార్తికేయ 2 బ్లాక్ బస్టర్ సక్సెస్ తో ప్యాన్ ఇండియా ఇమేజ్ సంపాదించుకున్నాక ఒక్కసారిగా నెమ్మదించడం అభిమానులను టెన్షన్ పెడుతోంది. 18 పేజెస్ ఓ మోస్తరుగా బాగానే ఆడినా స్పై రూపంలో దక్కిన డిజాస్టర్ కొంచెం బ్రేక్ వేసింది. ఎప్పటి నుంచో నిర్మాణంలో ఉండి లేట్ గా రిలీజయ్యింది కాబట్టి 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'ని కౌంట్ లోకి వేసుకోకపోయినా ఫిల్మోగ్రఫీలో ఒక ఫ్లాప్ గా మిగిలిపోయింది. వీటిని మినహాయిస్తే ఒక పెద్ద హిట్టు తర్వాత నిఖిల్ చూసిన గ్యాప్ అక్షరాలా మూడు సంవత్సరాలు. ఇప్పటిదాకా కొత్త సినిమా రిలీజ్ డేట్ రాలేదు. స్వయంభు మీద ఇండస్ట్రీ వర్గాల్లో పాజిటివ్ టాక్ నడుస్తోంది. పీరియాడిక్ సెటప్ లో చాలా పెద్ద బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. నిఖిల్ దీనికోసం కత్తిసాము, మల్లయుద్ధం లాంటివి నిజంగా నేర్చుకుని డూప్స్ లేకుండా రిస్క్ చేశాడు. కానీ ఇప్పటిదాకా విడుదల తేదీ కానీ, షూటింగ్ ఎక్కడి దాకా వచ్చిందనే కబురు కానీ ప్రొడక్షన్ హౌస్ నుంచి రాలేదు. రామ్ చరణ్ నిర్మాతల్లో ఒకడిగా వ్యవహరిస్తున్న ది ఇండియా హౌస్ కూడా నిఖిల్ కు చాలా ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్. కొన్ని వారాల క్రితం భారీ ఖర్చుతో వేసిన సెట్స్ వాటర్ ట్యాంకర్ డామేజ్ అవడం వల్ల మొత్తం కూలిపోయింది. దీంతో తాత్కాలికంగా బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. తర్వాత నో అప్డేట్. నిన్న ఏషియన్ సంస్థ ఒక సూపర్ హీరో మూవీ చేయబోతున్నట్టు కొత్త అనౌన్స్ మెంట్ ఇచ్చింది. దర్శకుడు, టీమ్ తదితర వివరాలు చెప్పలేదు కానీ నిఖిల్ ఖాతాలో మరో ప్యాన్ ఇండియా మూవీ తోడయ్యింది. వినడానికి ఇవన్నీ బాగానే ఉన్నాయి.

# సబలెంక, అల్కరాజ్ ముందంజ



ప్రతిష్ఠాత్మకమైన యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో రెండో సీడ్ కార్లోస్ అల్కరాజ్, ఆరో సీడ్ బెన్ షెల్టన్ (అమెరికా) రెండో రౌండ్‌లో విజయం సాధించి ముందంజ వేశారు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అరినా సబలెంక (బెలారస్), ఐదో సీడ్ మిరా అంద్రీవా (రష్యా) మూడో రౌండ్‌లో ప్రవేశించారు. ఏడో సీడ్ జస్మయిన్ పౌలిని (ఇటలీ), ఎలిసె మార్టెన్స్ (బెల్జియం) తదితరులు కూడా రెండో రౌండ్‌లో జయకేతనం ఎగు వేశారు. మార్టెన్స్ 62, 63తో లులు సున్ (ఆస్ట్రేలియా)ను ఓడించింది. పౌలిని కూడా అలవోక విజయంతో మూడో రౌండ్‌కు దూసుకెళ్లింది. అమెరికా క్రీడాకారిణి ఇవా జొవిక్‌తో జరిగిన పోరులో పౌలిని 63, 63తో జయభేరి మోగించింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన పౌలిని ఏ దశలోనూ ప్రత్యర్థికి కోలుకునే అవకాశం ఇవ్వలేదు. చివరి వరకు దూకుడుగా ఆడి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. అంద్రీవా కూడా రెండో రౌండ్‌లో అలవోకగా నెగ్గింది. రష్యాకే చెందిన పొటపొవాతో జరిగిన పోరులో అంద్రీవా 61, 63తో విజయం సాధించింది. ప్రారంభం నుంచే అంద్రీవా తన మార్క్ ఆటతో ముందుకు సాగింది. కళ్లు చెదిరే షాట్లతో ప్రత్యర్థిని హడలెత్తించింది. చివరి వరకు జోరును కొనసాగిస్తూ ఎలాంటి ప్రతిఘటన లేకుండానే రెండు సెట్లను తన ఖాతాలో వేసుకుని మూడో రౌండ్‌లో ప్రవేశించింది. మరో మ్యాచ్‌లో వొంద్రుసొవా (చెక్) విజయం సాధించింది. అమెరికాకు చెందిన కెస్లర్‌తో జరిగిన రెండో రౌండ్‌లో వొంద్రుసొవా 76, 62తో జయకేతనం ఎగుర వేసింది. మరోవైపు టాప్ సీడ్ సబలెంక కూడా మూడో రౌండ్‌కు చేరుకుంది. రష్యాకు చెందిన పొలిన కుదెర్‌మెటొవాతో జరిగిన రెండో రౌండ్‌లో సబలెంక 76, 62తో విజయం సాధించింది. తొలి రౌండ్‌లో సబలెంకకు ప్రత్యర్థి నుంచి కాస్త పోటీ ఎదురైంది. అయితే టైబ్రేకర్‌లో సబలెంక సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో ఎలాంటి ప్రతిఘటన లేకుండానే విజయాన్ని అందుకుని మూడో రౌండ్‌లో ప్రవేశించింది.

# ఇలా జరిగితే 9వసారి ఆసియా కప్ విజేతగా భారత్



ఆసియా కప్ 2025 టోర్నమెంట్ సెప్టెంబర్ 9న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గడ్డపై ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 10 నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో జరిగే మ్యాచ్‌తో భారత జట్టు ఆసియా కప్ 2025లో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. సెప్టెంబర్ 14న దుబాయ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. సెప్టెంబర్ 19న ఒమన్‌తో భారత్ తన మూడవ గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత సూపర్ ఫోర్ దశ ప్రారంభమవుతుంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని 15 మంది సభ్యుల భారత జట్టు ఆసియా కప్ 2025 టోర్నమెంట్ కోసం సెప్టెంబర్ 4న దుబాయ్‌లో సమావేశమవుతుంది. ఈసారి భారత జట్టు ఆటగాళ్ళు ముంబై నుంచి కాకుండా.. వారి వారి ప్రదేశాల నుంచి నేరుగా దుబాయ్ చేరుకుంటారు. 2026 టీ20 ప్రపంచ కప్ వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరుగుతుంది. అందుకే, 2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టోర్నమెంట్ కూడా టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. 2025 ఆసియా కప్ ట్రోఫీని గెలుచుకోవడానికి భారత్ బలమైన పోటీదారుగా మారాలని చూస్తోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## మొయినాబాద్ లో "మహిళా మిస్సింగ్" కేసు...



**మొయినాబాద్ ఆగష్టు 29:(మన వార్త ప్రతినిధి )** మొయినాబాద్ కేంద్రంలో గొల్ల నాగప్ప వయసు 31,అతని భార్య కవిత 26,లేబర్ వృత్తి చేసుకుంటూ నివాసం ఉంటున్నారు. 28-08-2025 రోజు ఉదయం తొమ్మిది గంటలకు అతని భార్య పని రీత్యా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో చుట్టుప్రక్కల మరియు బంధుమిత్రుల ఇంటి దగ్గర వెతికిన ఆచూకీ దొరకపోవడంతో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు....

## జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా ఎల్కతుర్తి లో అవగాహన ర్యాలీ




**హనుమకొండ జిల్లా ఆగస్టు 29(మనవార్త ప్రతినిధి):** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా,ఎస్ ఆర్ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎన్,ఎన్ సి సి యూనిట్లు సంయుక్తంగా హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించు కుని, ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ నుండి ఎల్కతుర్తి సర్కిల్ వరకు క్రీడల అవగాహన ర్యాలీని నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎన్ ఎస్ కో.ఆర్డినేటర్ అసోసియేట్ ఫిజికల్ డైరెక్టర్ డా. కె. రవీందర్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ శ్రీకారం చుట్టి,యువతలో క్రీడలు మరియు ఫిట్‌నెస్ ప్రాముఖ్యత పై అవగాహన పెంచడంలో ఎస్ ఆర్ యూనివర్సిటీ తీసుకున్న ఈ ఆరంభాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా.ఏ.వి.వి.సుధాకర్, వ్యవసాయ డీన్ డా.భూపాల్ రాజు,డా.మోహన కీర్తి,అలాగే ఎన్ సి సి ఆఫీసర్లు లెఫ్టినెంట్ రాజేశ్వర్ రావు, హరి బాబు హాజరై,విద్యార్థులను క్రీడలలో చురుకైన పాత్ర పోషించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శిస్తు,జట్టు భావన,నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు ఎన్ సి సి కేడెట్లు ఉత్సాహంగా పాల్గొని,స్పోర్ట్స్ ద స్పిరిట్ ఆఫ్ లైఫ్ అనే సందేశాన్ని ప్రజల్లో వ్యాప్తి చేశారు. ఈ కార్యక్రమం చివరగా,ఫిట్‌నెస్,క్రీడా స్ఫూర్తి,ఆరోగ్యకరమైన జీవన శైలిని సమాజంలో ప్రోత్సహించేందుకు ప్రమాణం చేశారు.

## చిన్నక్రాంతి కాలనీలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం



**- కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 29, మనవార్త.**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చిన్న క్రాంతి కాలనీలో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న క్రాంతి కాలనీ మహిళలు శాస్త్రోక్తంగా, వేద పండితుల మంత్రోచ్చరణతో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న క్రాంతి కాలనీలో గణేష్ నవరాత్రులు విశేష పూజలతో నిర్వహిస్తున్నామని కాలని అధ్యక్షుడు మేడ బాపురాజు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కోశాధికారి శివ కుమార్ అన్నారు. మా కాలనీ అభివృద్ధికి కృషిచేసిన ప్రతి నాయకునికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వినాయకుని ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ నిలుగొండ వెంకటేష్ గౌడ్,ఉపాధ్యక్షులు పోలు విక్రమ్ గౌడ్, రామరాజు, సంపత్,సంయుక్త కార్యదర్శులు రవీందర్,శివరాత్రి నరేష్, సహాయ కార్యదర్శులు శ్రీనివాస్ చారి, సాంస్కృతిక కార్యదర్శిలు ప్రశాంత్, మెంబర్లు పుప్పాల సతీష్,ఉమేష్, శ్రీకాంత్, ప్రశాంత్ గౌడ్, కాలనీ పెద్దలు, అధిక సంఖ్యలో కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న రాకేష్-దీపిక దంపతులు

**-ఆదర్శంగా నిలుస్తున్న శివకుమార్ కుటుంబ సభ్యులు...**

**-దివ్యాంగ పిల్లలకి తమ వంతు సాయం...**

**జమ్మికుంట, ఆగష్టు 29(మనవార్త)** జమ్మికుంట పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు, జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, రామ సాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ బచ్చు శివకుమార్ ప్రేమలత దంపతుల కుమార్తె శ్రీమతి కండే రాకేష్ -దీపిక జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని




దివ్యాంగ పిల్లలందరికీ భోజనం ఏర్పాటు చేసి పళ్ళు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి అమెరికాలో ఉంటున్న శ్రీమతి శ్రీ కండె రాకేష్, దీపిక 30000 రూపాయల విలువ గల ఫ్రిడ్జ్, 50 వేల రూపాయల విలువగల జనరేటర్, రెండు సీలింగ్ ఫ్యాన్ లను ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు కి అందజేశారు. ఈ సందర్భంగా బచ్చు శివ కుమార్ మాట్లాడుతూ మా కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఈ వస్తువులను ఆశ్రమానికి వితరణ చేయడం జరిగిందని, మున్ముందు కూడా ఈ ఆశ్రమ అభివృద్ధిలో పాలు పంచుకొని, ఆశ్రమ అభివృద్ధికి పాటుపడతానని,చాలామంది దాతలు సహకరిస్తే,ఎంతో మంది మానసిక దివ్యాంగుల పిల్లల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ఆయన అన్నారు. కొండ్ల నగేష్ మాట్లాడుతూ బచ్చు శివకుమార్ వాళ్ళ కూతురు కండే దీపిక దివ్యాంగ పిల్లలకు ఉపయోగపడే ఫ్రిడ్జ్,జనరేటర్, ఫ్యాన్స్ ఇవ్వడం ఎంతో అభినందనీయమని, ఈ ఆశ్రమంలో దివ్యంగా పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కండే రాకేష్ దీపికలను ఆయన అభినందించారు. ఇలాంటి సహకారం అందించిన బచ్చు శివకుమార్ ఫ్యామిలీ కి మరియు శ్రీమతి కండె రాకేష్-దీపిక కుటుంబ సభ్యులందరికీ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో, యాంసాని సమ్మయ్య ,పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కిలా వరంగల్ తహసిల్దార్ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు



**వరంగల్ ఆగస్టు 29(మనవార్త ప్రతినిధి):** వరంగల్ జిల్లా లోని వరంగల్ కిలా వరంగల్ మండల తహసీల్దార్ బండి నాగేశ్వర్ రావు పైన అక్రమ ఆస్తులకేసు నమోదు చేసిన తెలంగాణ అనినీతి శాఖ అధికారులు. అతని బంధువులకు సంబంధం గల 7 ప్రదేశాలలో సోదాలు ఆదాయానికి మించి అక్రమాస్తుల కేసులో తహసీల్దారు అక్రమాలు బయటపడ్డాయి. ఒకటి కాదు రెండు కాదు. అవినీతి నిరోధక శాఖ కొన్ని రూ. కోట్ల విలువైన అక్రమాస్తులు బయటపడ్డాయి. కొన్నేళ్లుగా సదరు తహసీల్దారుపై నివురు గప్పిన నిప్పులా అవినీతి ఆరోపణలు ఉండగా,వాటిని పటా పంచలు చేస్తూ. ఏసీబీ అధికారులు అక్రమ లెక్కలను తేల్చారు. ఏకకాలంలో అనేకచోట్ల దాడులు నిర్వహించి అక్రమాస్తులు,భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ తహసీల్దారు ఇళ్లలో దాడులు నిర్వహించడంతో,ఇలాగే ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు తహసీల్దార్లు,రెవెన్యూ అధికారుల గుండెల్లో రైళు పరిగెడుతున్నట్లు తెలుస్తున్నది. పక్కా సమాచారంతో. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. వరంగల్ జిల్లా పరిధిలోని ఖిలావరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వరరావు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు సంచలనం ఏసీబీ అధికారులు తహసిల్దారు బండి నాగేశ్వరరావు నివాసాల్లో ఏకకాలంలో సోదాలు జరిపి ఆదాయానికి మించి ఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకోవడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంచలనం కలిగించింది. బండి నాగేశ్వర్ రావు తహసిల్దారుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కీలకమైన వివిధ మండలాల్లో పనిచేశారు. హనుమకొండ జిల్లాలో కమలాపురం,ధర్మసాగర్,కాజీపేట, హసన్ పర్తి మండలాల్లో తహసీల్దారుగా పనిచేసిన నాగేశ్వర్ రావు ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఖిలావరంగల్ తహసిల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఖిలా వరంగల్ మండలానికి రావడానికి ముందు బండి నాగేశ్వర్ రావుపై హసన్ పర్తి,కాజీపేట మండలాల్లో పనిచేసిన సమయంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు తహసిల్దార్ బండి నాగేశ్వర్ రావు పై దృష్టి సారించినట్లు సమాచారం. ఆయన ఆదాయానికి మించి ఉన్నట్లు ఆస్తుల చిట్టాను గుర్తించిన తర్వాత ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులకు దిగినట్లు తెలిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బండి నాగేశ్వర్ రావుతో పాటు మరికొందరు తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులపై దృష్టి నజర్ పెట్టిన ఏసీబీ అధికారులు తాజాగా బండి నాగేశ్వర్ రావు నివాసాల్లో దాడులు జరపటం రెవెన్యూ శాఖలో కలకలం రేపింది. దర్యాప్తులో భాగంగా తహసీల్దార్ బండి నాగేశ్వరరా వును ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి, స్పెషల్ జడ్జ్ ముందు హాజరుపరిచారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయవచ్చని ఏసీబీ కోరింది. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొంది. వాట్సప్ నంబర్ 94404 46106 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



**-మహిళా సాధికారత పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..**

**-కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి...**

**పెబ్బేరు. ఆగస్టు 29 (మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో అప్పుడు,ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు పెబ్బేరు,శ్రీరంగాపూర్ మండలాలకు 57 మందికి సంబంధించి 38 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని ఆర్టీసీ బస్సుల కొనుగోళ్లలో మహిళల భాగస్వామ్యం, విద్యార్థులకు పాఠశాల దుస్తుల తయారీ,వడ్డీ లేని రుణాలు,మహిళల భాగస్వామ్యంతోనే డీజిల్ బంకులు,రైస్ మిల్లులు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ%ౌ% సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. మహిళలకు 2500 భృతి, పింఛన్లు, అమలు చేసేది ఉందన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసిన మితిమీరిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఇన్ని పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దాంతో మిగిలిన పథకాల అమలుకు కొంత లేట్ అవుతుంది అయినా త్వరలోనే అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మరో వారం రోజుల్లో పాఠశాలలకు, వసతి గృహాలకు సంబంధించిన నూతన భవనాల నిర్మాణాలకు కావలసిన అనుమతులు జారీ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే తెలిపారు. ఇసుక కావలసిన లబ్ధిదారులు అధికారులకు ముందస్తు సమాచారం అందించి సమకూర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదినిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, పెబ్బేరు మండల తాసిల్దార్ మురళి గౌడ్,శ్రీరంగాపురం తాసిల్దార్ రాజు,ఎంపీడీవో రోజా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రంజిత్ కుమార్ యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, సురేందర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,నరసింహనాయుడు,బీరం రాజశేఖర్ రెడ్డి,మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిపోయిన బాధితులను ఆదుకుంటాం



**-ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు..**

**చిన్న శంకరంపేట ఆగష్టు 29 (మన వార్తా ప్రతినిధి)** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధితులను ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. చిన్న శంకరంపేట మండలంలోని పలు గ్రామాల్లో వర్షానికి పురాతన ఇండ్లు కోల్పోయి బాధితుల రోడ్డున పడ్డారు. శుక్రవారం ఖాజాపూర్ గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించి ఇల్లు కూలిపోయిన బాధితులను పరామర్శించి, టాపర్లను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు అనే పద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పురాతన ఇండ్లు ఖాళీ చేసి పునరావసం కల్పించుకోవాలని సూచించారు. ఏమైనా సంఘటనలు ఏర్పడితే అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చా. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ పెద్ద అక్బర్, తిగుల్ల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.